APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## పదేళ్లలో రూ.84 లక్షల కోట్లు!

2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భ-యంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 14-12-2024 | సంపుటి : 15 | సంచిక : 156 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# రూ.1800 కోట్లు ఇవ్వండి!

- కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- వెనుకబడిన జిల్లాల పెండింగ్ నిధులకు వినతి
- ఏపీ నుంచి రూ.408 కోట్లు ఇప్పించాలని విన్నపం
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం రైల్వే మంత్రికి వినతి
- ఢిల్లీ టూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజీబిజీ



**నీలగిరివార్త - స్టేట్‌బ్యూరో :**
రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి విజ్ఞప్తి చేశారు. 9 జిల్లాలకు సంబంధించి 2019 నుంచి 2024 వరకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించిన అంశాన్ని వారి దృష్టికి తెచ్చిన ముఖ్యమంత్రి ఆ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఎంపీలతో కలిసి పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ గారిని వారి చాంబర్ లో కలిసి రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న పలు అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. రాష్ట్ర పునర్విభజన తర్వాత

మిగతా 2వ పేజీలో...



# అల్లు అర్జున్ అరెస్ట్ వెనుక ఎవరు?

సక్సెస్ మీట్‌లో సీఎం పేరు గుర్తు లేకపోవడమే కారణమా ?
అరెస్ట్ వెనుక రాజకీయ కుట్రనా ? పెద్ద హీరోల పాత్రనా ?



**ఇన్వెస్టిగేషన్ బ్యూరో - నీలగిరివార్త :**
నిజానికి ఆ బెనిఫిట్ షోకి అల్లు అర్జున్ వస్తున్నాడని కనుక బందోబస్తు కల్పించాలని పోలీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం ముందే దరఖాస్తు చేసుకుందట. అయినా ఆ దురదృష్టకరమైన తొక్కిసలాట జరిగి ఒకరు మరణించడంలో పోలీసుల వైఫల్యమే కనిపిస్తోంది. అసలు అరెస్ట్‌కు కారణం తొక్కిసలాట సంఘటన కానే కాదు. మొన్న సినిమా ఫంక్షన్‌లో అల్లు అర్జున్ థాంక్స్ చెబుతూ రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయినందుకే అని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజమే అనిపిస్తుంది. ఈ కేసులో జరుగుతున్న పరిణామాలు చూ-స్తుంటే! ఈ కేసులో ఏ-11 గా ఉన్న అల్లు అర్జున్‌ను పోలీసులు ఆయన బెడ్‌రూం వరకూ ఇంట్లోకి చొచ్చుకెళ్లి అరెస్ట్ చేశారంటే అది ప్రభుత్వ పెద్దల

మిగతా 2వ పేజీలో...

## అలా హైకోర్టులో!

- బన్నీని రక్షించిన లాయర్ నిరంజన్‌రెడ్డి
- హైకోర్టులో వాదనలు ఆద్యంతం ఉత్కంఠభరితం
- తన విచక్షణ అధికారంతో హైకోర్టు మధ్యంతర బెయిల్
- మధ్యంతర బెయిల్‌కు ఒప్పించిన నిరంజన్ రెడ్డి కృషి ఎనలేనిది
- ఇంతకు ఎవరీ లాయర్ నిరంజన్‌రెడ్డి!



2లో



## డిసెంబర్ 31 రాత్రి!

- వేడుకలపై కఠిన ఆంక్షలు
- హైదరాబాద్‌లో నిబంధనలు
- సీపీ సీవీ ఆనంద్ నిర్ణయం
- అశ్లీల,అసభ్యకర డ్యాన్స్‌లు నిషేధం
- రాత్రి 10 తరువాత లౌడ్‌స్పీకర్లు బంద్
- వేడుకల ప్రదేశంలో సీసీ కెమెరాలు మస్ట్!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఇంకొద్ది రోజుల్లో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టబోతున్నాం. న్యూ ఇయర్ కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి ఇప్పటి నుంచే హైదరాబాద్ ముస్తాబవుతోంది. వేడుకల కోసం సిద్ధమౌతోంది. ఇప్పటికే ఈ దిశగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు ఆఫర్లను సైతం ప్రకటించాయి కూడా. ఈ పరిస్థితుల మధ్య హైదరాబాద్ నగర పోలీసులు కఠిన ఆంక్షలను అమలు లోకి తీసుకుని రానున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ఉద్రిక్త పరిస్థితులకు తావు ఇవ్వకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నారు. మాదక ద్రవ్యాలు, విచ్చలవిడిగా మద్యం సేవించడాన్ని అరికట్టే దిశగా అడుగులు వేయనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. పబ్బులు, స్టార్ హోటళ్లు, బార్లపై నిఘా

మిగతా 2వ పేజీలో...



# ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పు!

- వారిపై కేసులు రద్దు చెయ్యి..
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ డిమాండ్
- చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించింది నువ్వే!
- కెమెరాలకు దొరకగానే అధికారులను బలి చేస్తావా?




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
లగచర్ల రైతుకు బేడీలువేసిన ఘటన లో కంది సెంట్రల్ జైలు జైలర్ సంజీవరెడ్డిని సస్పెండ్ చేయడంతో పాటు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్‌పై విచారణకు ఆదేశించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికి పోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట!జైల్లో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట!వారి కుటుంబ సభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసిభయపెట్టడం, బెదిరించడం ఓకేనట! నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట! గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట! అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని

మిగతా 2వ పేజీలో...



## 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

- గ్రీన్ పవర్ ఉత్పత్తికి దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడి

**నీలగిరివార్త, హైదరాబాద్ :**
2030 నాటికి 20 గిగా వాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొంది స్తుంది, పునరుత్పత్తి(గ్రీన్ పవర్) విద్యుత్ రంగం దిశగా రాష్ట్రం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిసెంబర్ 14 నుండి 20, 2024 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా, తెలంగాణలో విద్యుత్ పొదుపు వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి సంస్థ అధికారులు రూపొందించిన 2025 సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ పొదుపు క్యాలెండర్ను శుక్రవారం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030 నాటికి 20 జీడబ్ల్యూ పునరుత్పత్తి విద్యుత్ మరియు 2035 నాటికి 40జీడబ్ల్యూ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తుందని వెల్లడించారు. విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థత సాధనకు అన్నిరంగాల్లో టెక్నాలజీఆధారిత చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు షురూ!

- ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో రాజుకోనున్న వేడి
- గ్రామీణ ప్రాంతాలలో మొదలైన ఎన్నికల కోలాహలం
- ఈ నెల 17న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటన
- డబ్బు, మద్యం ఎన్నికల్లో ఏరులై పారకుండా చర్యలు అవసరం.
- సిబ్బందికి అవసరమైన ఎన్నికల నియమావళి,పుస్తకాలు రెడీ!
- పూర్తయిన అభ్యంతరాల స్వీకరణ : నారాయణరావు, డీపీఓ




**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రతినిధి :**
జిల్లాపంచాయతీ కార్యాలయాలకు ఎన్నికలసిబ్బందికి అందించే ఎన్నికల నియమావళి, విధుల నిర్వహణ సంబంధించిన పుస్తకాలు చేరవేసిన సమాచారం అందింది. ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లోఎన్నికలవేడి రాజుకోనుంది. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 240 సర్పంచ్, 2044 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాలు, వార్డుల వారీగా ఇప్పటికే ఓటరు జాబితాలను సిద్ధంచేయగా తాజాగా పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించి ఈ నెల 17న తుది జాబితాను ప్రకటించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ నెల 12వ తేదీ వరకు మండల స్థాయిలో పోలింగ్ కేంద్రాల జాబితాపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాల్ని స్వీకరించారు. ఈ నెల 13న పరిష్కారం చేసేలా చర్యలు

మిగతా 2వ పేజీలో...

# అలా హైకోర్టులో!

- బన్నీని రక్షించిన లాయర్ నిరంజన్‌రెడ్డి
- హైకోర్టులో వాదనలు ఆద్యంతం ఉత్కంఠభరితం
- తన విచక్షణ అధికారంతో హైకోర్టు మధ్యంతర బెయిల్
- మధ్యంతర బెయిల్‌కు ఒప్పించిన నిరంజన్ రెడ్డి కృషి ఎనలేనిది
- బన్నీ మద్దతుదారుల హర్షామోద వ్యాఖ్యలు
- ఇంతకు ఎవరీ లాయర్ నిరంజన్‌రెడ్డి!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
సాధారణంగా రిమాండ్ విధించిన తర్వాత క్వాష్ పిటిషన్‌లో బెయిల్ ఇవ్వని నేపథ్యం.కానీ హైకోర్టు తన విచక్షణ అధికారంతో అల్లు అర్జున్‌కి మధ్యంతర బెయిల్ ఇచ్చింది. బన్నీ తరఫు లాయర్ నిరంజన్ రెడ్డి తనవాదనలతో బెయిల్ ఇప్పించడం లో సక్సెస్ అయ్యారు. అర్నబ్ గోస్వామి కేసుని మెన్షన్ చేస్తూ బెయిల్ సంపాదించిన నిరంజన్ రెడ్డి అల్లు అర్జున్‌ని ఎట్టి పరిస్థితుల్లోనైనా జైలుకు పంపించాలని శతవిధాలా ప్రయత్నించిన పబ్లిక్



ప్రాసిక్యూటర్. షారుక్ ఖాన్ కేసులో గతంలో ఓ సినిమా ప్రమోషన్ కోసం ఆయన రైలులో ప్రయాణించగా రైల్వే స్టేషన్ లో ఓ వ్యక్తి మరణించగా అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును గుజరాత్ హైకోర్టు కొట్టి వేసినట్లు హైకోర్టులో నిరంజన్‌రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. అయితే తన వాదనలతో హైకోర్టును మధ్యంతర బెయిల్‌కు ఒప్పించిన నిరంజన్ రెడ్డి కృషి ఎనలేనిదని బన్నీ మద్దతుదారులు తెలిపారు. కొసమెరుపు ఏంటంటే గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి 35 మంది చనిపోయిన ఘటనలో చంద్రబాబుపై కూడా కేసు వేసింది నిరంజన్‌రెడ్డే కావడం గమనార్హం. వైసీపీ ఎంపీగా కూడా నిరంజన్‌రెడ్డి కొనసాగుతున్నారు. కానీ నిరంజన్‌రెడ్డి ఆదిలాబాద్ జిల్లా వాసి కావడం విశేషం.

# పదేళ్లలో రూ.84 లక్షల కోట్లు!

- ఆర్థిక తెలంగాణగా అవతరించనున్న రాష్ట్రం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**నీలగిరివార్త, హైదరాబాద్ :**
రానున్న పది సంవత్సరాల్లో తెలంగాణాను ట్రిలియన్ డాలర్ల (రూ. 84 లక్షల కోట్ల) ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. కృత్రిమ మేథ, సెమీ కండక్టర్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ లు చోదక శక్తులుగా ఈ అసాధారణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన వెల్లడించారు. కృత్రిమ మేథలో దిగ్గజ సంస్థ 'ఫెనామ్' హైటెక్ సిటీలో శుక్రవారం నాడు నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపడా నిపుణులైన మానవ వనరులను అందిస్తామని ఆయన తెలిపారు. ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించడం ద్వారా యువతలోని పూర్తి సామర్థ్యాలను వెలికితీయడంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఫెనామ్ లాంటి యూనికార్న్ సంస్థలు సహాయ పడాలని ఆయన ఆకాంక్షించారు. కృత్రిమ మేథ, ఆటోమేషన్ వినియోగం ద్వారా విప్లవాత్మక మార్పులు సృష్టించడంలో ఉన్న అవకాశాలపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి 500 మందికి పైగా హెచ్ ఆర్ నిపుణులు, చీఫ్ ఎక్స్ పీరియన్స్ అధికారులు, ఆవిష్కర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఒలింపియన్ అభినవ్ బింద్రా, ఫెనామ్ అధ్యక్షుడు, సహ వ్యవస్థాపకుడు హరి బైరెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయి కృష్ణ, ఐటీ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.



# అకాల మరణాలకు కారణం నువ్వు కాదా?

- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- బుచ్చమ్మ, రవీందర్ మరణాలకు కారణం హైడ్రా బుల్డోజరే?
- అమాయకులను బలితీసుకొని ఏం బావుకుంటావ్ రేవంత్?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రామంతాపూర్ కేటీఆర్ నగర్ లో ఇంటి కూల్చివేత మార్కింగ్ తో మనస్తాపంతో గుండెపోటుకు గురైన రవీందర్ మరణానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. ఈ చావుకు కారణం నువ్వు కాదా? నీ హైడ్రా బుల్డోజర్లు కారణం కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రాతో పేదల్లో భయం నింపింది నువ్వు కాదా? పేదల గూడులను కూల్చుమన్నది నువ్వు కాదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. డీపీఆర్ లేదంటూనే ఇళ్ల మీద మార్కింగ్ లు వేసి ప్రజలను భయ-



భ్రాంతులకు గురిచేసింది నువ్వు కాదా? అని, బుచ్చమ్మ అకాల మరణానికి బాధ్యుడివి నువ్వే! రవీందర్ గుండెను ఆపింది నీ హైడ్రా బుల్డోజరే! అంటూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. నీవు ఏం బావుకుంటావ్ రేవంత్? అమాయకులను బలితీసుకొని
వారి బ్రతుకులను ఛిద్రం చేసివాళ్ళ కుటుంబాలను చిన్నాభిన్నం చేసి, వారి గుండెలను ఆపేసి? అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

**రిటైర్డ్ జడ్జీ బి.చంద్ర కుమార్**

**హైదరాబాద్ ప్రతినిధి- నీలగిరివార్త :**
కార్మికుల శ్రమతో నిర్మించబడిన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవలసిన బాధ్యత కార్మిక వర్గంపై బాధ్యత ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంతి హైకోర్టు జడ్జీ చంద్రకుమార్ కేంద్ర కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బాగ్ లింగంపల్లిల్లోని ఓంకార్ భవన్లో జరుగుతున్న టియుసిఐ 5వ జాతీయ మహాసభల బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. భారత దేశ పురోభివృద్ధిలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఘనీయంగా ఉందన్నారు. దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రగతిలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఎనలేనిదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం రంగ సంస్థలను కారుచౌకగా బడా కార్పోరేట్ కంపెనీలకు అప్పగించటమంటే, ఈ ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రజల, కార్మికుల శ్రమను, సంపదను దోచిపెట్టడమేనని విమర్శించారు. మహాసభల ఆహ్వాన సంఘం కమిటీ ఛైర్మన్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఛైర్మన్ నల్లా సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రిజర్వేషన్లు కొనసాగలంటే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు అనివార్యమన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి కేంద్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఐక్యంగా కార్మికుల హక్కులు, చట్టాలు అమలు కోసం, రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటాలు ఉధృతం చేయాలని విజ్ఞప్తి చేశారు. టియుసిఐ కేంద్ర కమిటీ అధ్యక్షులు ఫ్రెడీ కె థాజత్, ప్రధాన కార్యదర్శి చార్లస్ జార్జ్ మాట్లాడుతూ దేశంలో కలిసి వచ్చే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని పనిచేస్తామన్నారు. టియుసిఐ దేశంలో బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణానికి ఈ మహాసభలో రూపకల్పన చేస్తామన్నారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు, దొంతి రాజేష్ ఖన్నా, విడుదలతలై కుమారన్, బసవలింగప్పా తదితరులు ప్రసంగించారు. తొలుత అమరవీరుల పాటలతో టియుసిఐ జెండాను ఆవిష్కరించారు. అమరులైన కార్మికులను, నాయకులను స్మరించుకున్నారు. దేశంలోని పది రాష్ట్రాల నుంచి 200 కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరైనారు.

# రూ.1800 కోట్లు ఇవ్వండి !

మొదటిపేజీ తరువాయి..
హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిన విషయాన్ని తెలియజేశారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు రూ. 703.43 కోట్లను తెలంగాణ భరించిందని, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా కింద రూ. 408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఆ మొత్తం చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపినప్పటికీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఆ విషయంలో కేంద్ర హెూం శాఖ సైతం ఆ ఏపీకి లేఖలు రాసినట్టు గుర్తుచేశారు. వడ్డీతో సహా ఆ మొత్తం తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని సీఎం కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ, తెలంగాణల మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని, ఆ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని సీఎంగారు కోరారు. 2014-15 లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులను కేంద్రం కేవలం ఏపీకి మాత్రమే కేటాయించిందని గుర్తుచేశారు. జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి



తెలంగాణకు రూ. 495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని, నిధులు ఇప్పించేలా ఆ విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి వెంట కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, కుందూరు రఘువీర్ , మాజీ ఎంపీ వి.హనుమంతరావు పాల్గొన్నారు.

**కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి..**
కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేవలం కాజీపేట వాసుల కల మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమని, దాన్ని సాకారం చేయడంలో కేంద్రం ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ఎంపీలతో కలిసి సీఎంగారు అశ్వనీ వైష్ణవ్ గారిని కలిశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని గుర్తుచేస్తూ ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని చెప్పారు. అలాగే, వికారాబాద్ - కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని, తద్వారా ఇరు ప్రాంతాల మధ్య రావాణాకు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని చెప్పారు. ఆ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూల వెనుకబడిన పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాలన్నీ సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు.

# ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పు!

మొదటిపేజీ తరువాయి..
తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్సకోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు.సంగారెడ్డి దవాఖానలో ఈసీజీఇతరపరీక్షలుచేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరో మారు హీర్యానాయక్‌కు గండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు.గురువారం ఉదయంహీర్యానాయక్ గుండెనొప్పి తో తీవ్ర



అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్ లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకోపరీక్షలుచేయగాఆసమయంలో నూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్సకోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండెబలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు.సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# డిసెంబర్ 31 రాత్రి!

మొదటిపేజీ తరువాయి..
ఉంచుతామని అన్నారు. కొత్త ఏడాది వేడుకల పేరుతో నిబంధనలను అతిక్రమిస్తే ఏ మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండబోదని తేల్చిచెప్పారు. నగర వ్యాప్తంగా షీ టీమ్స్ అందుబాటులో ఉంటాయని సీవీ ఆనంద్ తెలిపారు.
అశ్లీల,అసభ్యకర నృత్యాలు నిషేధం మహిళలు,యువతులు చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించితే భారత్ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. న్యూఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో అశ్లీల, అసభ్యకర నృత్యాలకు పాల్పడకూడదని, వాటిని నిషేధించామని సీవీ ఆనంద్ చెప్పారు.

**రాత్రి 10 తరువాత లౌడ్‌స్పీకర్లపై నిషేధం**
అవుట్ డోర్‌లో రాత్రి 10 గంటల తరువాత లౌడ్ స్పీకర్ల వినియోగం పైనా నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే 10,000 రూపాయల జరిమానాతో పాటు ఆరు నెలల పాటు జైలు శిక్షను ఎదుర్కొనాల్సి ఉంటుందని చెప్పారు. బంధు మిత్రులు కొత్త ఏడాది వేడుకలను నిర్వహించాలనుకుంటే పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. దీనికోసం 15 రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

**సీసీ కెమెరాలు తప్పనిసరి!**
వేడుకలను నిర్వహించదలిచిన ప్రదేశంలో సీసీ కెమెరాలు తప్పని సరి అని అన్నారు. రాత్రి ఒంటిగంట వరకు ఇండోర్ వేడుకలను నిర్వహించుకోవచ్చని, శబ్దం45 డెసిబల్స్‌కు మించకూడదని చెప్పారు. నగరవ్యాప్తంగా ఉన్న 3- స్టార్,5-స్టార్ హెూటళ్ల యజమానులు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిందేనని, దీనికి సంబంధించినపుటేజీనిభద్రపర్చాల్సి ఉంటుందని సీవీ ఆనంద్ అన్నారు. మద్యం సేవించిన వాళ్లు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా నిరోధించాల్సిన బాధ్యత న్యూఇయర్ ఈవెంట్ల నిర్వాహకులదేనని, వారి కోసం సొంత వాహనాలు లేదా క్యాబ్ లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.

# అల్లు అర్జున్ అరెస్ట్ వెనుక ఎవరు?

మొదటిపేజీ తరువాయి..
ఆదేశాలు లేకుండా జరగనే జరగదు. అతనేమీ మామూలు వ్యక్తి కాదు, ప్రముఖ నటుడు. జాతీయ అవార్డు గ్రహీత. మొన్ననే పాన్ ఇండియా లెవెల్లో పెద్ద హిట్ కొట్టాడు. ఈ సమయంలో ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపడం రేవంత్ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట. దీని పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయి. రేవంత్ అనుభవరాహిత్యం, అరాచక పాలనకు ఇది తాజా ఉదాహరణగా పేర్కొంటున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు షురూ!

మొదటిపేజీ తరువాయి..
చేపడుతున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట నూతనంగా మరొకటి ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కుటుంబ సభ్యుల ఓట్లు వేరు వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉంటే ఒకే కేంద్రంలో ఉండేలా సర్దుబాటు చేశారు. మరోవైపు ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 2600 బ్యాలెట్ బాక్సుల ఓవరాయిలింగ్ పనులు పూర్తయ్యాయి. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నియామకం, సంబంధిత అధికారులు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం తదితరఎన్నికలప్రక్రియ నిర్వహించేందుకు చకచకా ఏర్పాట్లు పూర్తవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల వేడిరాజుకుంటున్న వివిధ రాజకీయ పార్టీలుబలపర్చిన అభ్యర్థిగా పోటీలో నిలిచేలా ఆశావహులు నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పోటీ చేయాలనుకునే ఆశావహులు గ్రామ స్థాయి నాయకులను ప్రసన్నం చేసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో నలుగురు గుమికూడిన ప్రతి చోట సర్పంచి ఎన్నికల విషయమే చర్చించుకుంటున్నారు. మరోవైపు పైచేయి సాధించాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు సమీకరణాలు చేస్తున్నారు. ఎలాంటి వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టాలి? ఇతర పార్టీలను ఎలా ఎదుర్కోవాలనే వ్యూహారచనలు చేస్తున్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ఏరులైపారకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**పూర్తయిన అభ్యంతరాల స్వీకరణ : నారాయణరావు,డీపీఓ**
భూపాలపల్లి జిల్లాలోని మండలాల్లో పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమం పూర్తయింది.వచ్చినఅభ్యంతరాల్ని అభ్యంతరాలను పరిష్కరించి కలక్టర్ ఆమోదంతో ఈ నెల 13న తుది జాబితా ప్రచురిస్తాం. అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు 3300 మంది ఎన్నికల సిబ్బంది వివరాలను టీఈ పోల్ యాప్‌లో నమోదు చేశాం. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక · మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు · శనివారం 14-12-2024 · 03



## ఒంగోలులో జరిగే అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.





పెద్దదోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 13.

ఒంగోలులో అన్నదాతకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు, తాటిపర్తి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గంట. వెంకట రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి. అమ్మిరెడ్డి.రామిరెడ్డి ల ఆధ్వర్యంలో, శుక్రవారం అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులుభారీగా ఒంగోలుకు తరలివెళ్లారు.రైతులు,చిన్న, సన్న కారు రైతులు, రైతు కూలీల తోపాటు, వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు నిరసన కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి. అమ్మిరెడ్డి.రామిరెడ్డి, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గంట. వెంకట రమణారెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్. అబ్దుల్ మజీద్,చంద్రకాంత్ నాయక్, పెద్ద దోర్నాల ఎంపిపి భర్త గుమ్మ. యల్లేష్ యాదవ్, అల్లు. రాంభూపాల్ రెడ్డి, అమ్మిరెడ్డి.లక్ష్మీ రెడ్డి, గొలమారి.శేఖర్ రెడ్డి, అలుగుల.లక్ష్మయ్య, దొండేటి. కృష్ణారెడ్డి., కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ నేతలు రైతులతో కూటమి ప్రభుత్వంపై తెలియజేసిన నిరసన ధర్నా





కర్నూల్ నీలగిరి వార్త (13 డిసెంబర్)

కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అన్నదాతకి అండగా వైయస్ఆర్ సిపి ర్యాలీ మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్ హాకూటమి ప్రభుత్వం అన్నదాతలకు తక్షణమే రైతుకు పెట్టుబడి సాయం ఏడాదికి 20,000 వేలు ఇవ్వాలని,సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చెయ్యాలని ,ధ్యానానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని,దళారీ వ్యవస్థను నిర్మూలించాలని,తడిసిన రంగు మరినా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలని,ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలని, రైతులపై అదనపు భారం మోపే చర్యలు మానుకోవాలి అనె డిమాండ్లతో కూడిన వినతి అందజేసిన కర్నూలు జిల్లాఅధ్యక్షులు,ఎమ్మెల్లెలు,యోజకవర్గ ఇంచార్జులతో పాటు వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి శ్రేణులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు మరియు జరిమానా విధించిన మార్కాపురం వి అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ కోర్టు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 13.

ఆరుగురు నిందితులకు శిక్ష పడటంలో సమర్థవంతముగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, మరియు సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ.ఏ.ఆర్. దామోదర్ ఐ. పి. ఎస్. దోర్నాల మండలం, బొమ్మలాపురం గ్రామానికి చెందిన, ఒంగోల్ ఏ ప్రేమ్ (35స %శీ%, మృతుడు ). అనే వ్యక్తి యొక్క కెలీ టాన్ సుమారు15 ఏళ్ల క్రితం పరిసపోగు దావీదు వివాహం చేసుకున్న తర్వాత 4 నెలల క్రితం రైలు ప్రమాదంలో మరణించాడు.దావీదు మరణాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన అతని సోదరులు1) పరిశ పోగు ఏ పరిసపోగు కర్ణ ఏ కరుణ కుమార్(34 సం ).2) పరిసపోగు ఏ పరిస పోగు జె రావు %౦%/0 గురవయ్య(34 సం ).3) పరిస పోగు ఆనందరావు %౦%/0 గురవయ్య(34 సం ).4) పరిసపోగు జాన్ (40 సం ).5) పరిస పోగు నరేష్ఏ నరేష్ కుమార్(36 సం ).6) పరిస పోగు విల్సన్(45 సం ). ఒంగోలు ఏ ప్రేమ్ మరియు అతని కుటుంబ సభ్యులు దావీదు మరణానికి కారణమని పగ పెంచుకొని, తేదీ 6-9-2015 న సుమారు 15:00గం టలకు, ఒంగోల్ ఏ ప్రేమ్ కాలకృత్యాలు తీసుకోవడానికి గ్రామ శివారులకు వెళ్ళగా దావీదు అతన్ని, కాళ్లు, చేతులు మరియు రాళ్లతో విచక్షణారహితముగా కొట్టగా తీవ్ర గాయాలై దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరగా మెరుగైన వైద్యం కోసం%శీ%6-09-2015 సాయంత్రము %+ూ౧%, మార్కాపూర్ కు తరలించి అక్కడ నుంచి%++౧% గుంటూరుకు తరలించగా చికిత్స పొందుతూ ఒంగోలు ఏ ప్రేమ్ చనిపోయిన సంఘటనలో దోర్నాల పి.ఎస్. లో90/2015 %బ/o 143,148,326,302తీ/ష 149×జూ౧% ప్రకారం కేసు నమోదు చేయగా అప్పటి వై.పాలెం సీఐ కే.రవికుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించి, కోర్టు లో ఛార్జ్ సీట్ దాఖలు చేశారు. అనంతరము అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.బాలు నాయక్ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయానుసార%శీ% హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గ దర్శకత్వంలో ప్రతిష్టమైన గుడ్ ట్రాయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతముగా విచారణ నడిపి సరియైన సాక్షదారాలతో నిందితులపై నేర నిరూపణ చేసినందున తేదీ 13-12-2024 న మార్కాపురం %జ×% అడిషనల్ డిస్టిక్ట్ అండ్ సే షన్స్ కోర్టు జడ్జి శుభవాణి ఆరుగురు నింతులకు జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి రూ 1000/- రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్షదారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతముగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడట %శీ%లో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి వై.పాలెం సీఐ కే. రవికుమార్ కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఐ.వి. శ్రీనివాసరావు, పి. నాగేశ్వరరావు, %౧ +% 333 ఈ. నారాయణ, ప్రస్తుత తర్లపాడు పీ.ఎస్ కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్ లను ప్రకాశం జిల్లా ఎస్పీ.ప్రత్యేకముగా అభినందించారు.అని దోర్నాల ఎస్.ఐ.వి. మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు.

## ఎమ్మిగనూరు పట్టణాన్ని సుందరంగా తయారు చేస్తున్నాం

- 2 కోట్లతో పట్టణంలో రహదారుల నిర్మాణంబి
- ప్రతి ఇంటికి 24 గంటల పాటు తాగునీరు అందిస్తాం
- అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
- వైసీపీ రీ సర్వే పేరిట గట్ల పంచాయతీలు తెచ్చిపెట్టింది
- 2047 విజన్ తో సీఎం చంద్రబాబు ముందుకు పోతున్నారు
- ఏ ఎన్నికలు వచ్చినా వైసిపి జీవితకాలం ప్రతిపక్షంలోనే కూర్చుంటారు
- 2019- 24 లో వైసిపి 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది
- అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (13 డిసెంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ రోడ్డు నుండి కర్నూలు బైపాస్ రోడ్డు వరకు రూ .2 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపి హయాంలో వేసిన రోడ్డే ఇంతవరకు వేయలేదని, వైసిపి ఒక్క గుంత కూడా పూడ్చిన దాఖలాలు లేవన్నారు. ఎమ్మిగనూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మినూరు పట్టణాన్ని పెళ్లికూతురు లాగా ఏర్పాట్లు చేసేందుకు నాంది పలికామన్నారు. రాష్ట్రంలో ఆదర్శ మున్సిపల్ గా నిలబెడతామని, పట్టణ ప్రజలకు 24 గంటల పాటు తాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. టెక్స్ టైల్ పార్క్ వైసిపి ప్రభుత్వంలో వెనక్కి వెళ్లిన దాన్ని మళ్లీ తీసుకొచ్చామని తెలిపారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులో వైసిపి హయాంలో జరిగిన భూముల కబ్జా, దోపిడి , ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటే రాష్ట్ర ప్రజలు దాన్ని తిరస్కరించి 151 సీట్ల నుండి 11 సీట్లతో ప్రజలు ఇంట్లో కూర్చోబెటారన్నారు. రీ సర్వే పేరిట రైతులకు, ప్రజలకు గట్ల పంచాయతీ తెచ్చిపెట్టిందని, కూటమి ప్రభుత్వం వైసిపి చేసిన తప్పిదాలను సరిదిద్దుతున్నామని తెలిపారు. నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన గురు రాఘవేంద్ర ప్రాజెక్టు లో దొంగలు మోటర్లు ఎత్తుకెళ్లితే ఐదేళ్లగా వైసిపి అసలు పట్టించుకోలేదన్నారు. తాను 2 వేల కోట్లు ఆర్డీఎస్ ప్రాజెక్టును తీసుకొస్తే రివర్స్ టెండర్ పేరుతో వైసీపీ నాశనం చేసిందని మండిపడ్డారు. 2047 విజన్ తో సీఎం చంద్రబాబు నాయుడు ముందుకెళ్తున్నారని తెలిపారు. జెమిలి అయినా ఏ ఎన్నికలైన వచ్చిన వైసీపీకి ప్రజలు నమ్మే స్థితులు లేరని, జీవితకాలం ప్రతిపక్షంలోనే వైసీపీ ఉంటుందన్నారు. 2014 - 19లో 22 వేల మిలియన్ల లోటు ఉన్నటువంటి రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, 2019- 24 లో వైసిపి 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను నడ్డి విరిచిందన్నారు. వైసీపీ చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలోకి తీసుకొచ్చి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు పెన్షన్ ఇస్తానని చెప్పడం వల్ల కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (13 డిసెంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలోని పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటి పేద అనాధ బాల బాలికల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ... 20 సంవత్సరాలు జై భీమ్ ఎమ్మార్పీ ఎస్ సంఘం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు పెన్షన్ ఇవ్వాలని పోస్టు కార్డు ఉద్యమం, కలెక్టర్, ఆర్డీవో ఎమ్మార్వో లకు వినతి పత్రాలు ఇచ్చి,ఎనలేని పోరాటాలు చేసి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అహర్నిశలుగా కష్టపడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం 17వ డిమాండ్ ను గమనించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నిన్నటి దినమున కలెక్టర్ల సదస్సు, క్యాబినెట్ సదస్సులో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలను గుర్తించి పెన్షన్ ఇవ్వాలని చెప్పడం వల్ల కూటమి ప్రభుత్వానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని, ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జై భీమ్ ఎమ్మార్పీఎస్ తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలకు పెన్షన్ ఇవ్వడం అనే డిమాండ్ ను సాధించినందుకు అంతులేని ఆనందం పడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఎత్తున కృతజ్ఞత కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని మాట్లాడి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం లక్ష్యం కొరకు ఎప్పటికీ పనిచేస్తూ మిగతా లక్ష్యాలను కూడా సాధించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తూ, మిగతా సంఘాలు పూటకు ఒక సంఘం పెట్టుకొని పూట గడుపుకొని కాసులు దన్నుకుంటారు తప్ప లక్ష్యం కొరకు పనిచేయడం లేదని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల గ్రూప్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగనేటి నరసన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవి, జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, జిల్లా కన్వీనర్ మణికుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు పెద్ద ముష్టి నల్లన్న మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ సుమాల మాదిగ ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శావల సత్యానందం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప, జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతి రాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ పరంపోగు సురేష్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు నాయకంటి ఆదాము మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి నడిమిగేరి నాగరాజు మాదిగ, ఎరుకుల సేవ సంఘ నాయకుడు ఎరుకల శీను తదితరులు పాల్గొన్నారు.





## అత్యవసర సమావేశం తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి

**అధ్యక్షులు పోచంపల్లి రమణారావు.**

**నేడు రాజీవ్ స్వగృహాలో బండ్లగూడ లో సర్వసభ్యసమావేశం**

**ఈనెల 29 రవీంద్ర భారతిలో జరిగే బ్రాహ్మణ సమ్మేళనానికి మద్దతు**

రంగారెడ్డి జిల్లాప్రతినిధి నీలగిరివార్త

డిసెంబర్ 14 శనివారం ఉదయం 10 గంటలకు రాజీవ్ స్వగృ హాలో సంభావన అపార్ట్ మెంట్ బండ్లగూడ లోసమావేశం ఏర్పాటు చేసినట్లు రమణారావు తెలిపారు.ఈనెల 29 రవీంద్ర భారతిలో జరిగే బ్రాహ్మణ సమ్మేళనానికి మద్దతుగా మన సంఘం కూడా పాల్గొని అట్టే సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మొదటి సంవత్సర విజయోత్సవ సమావేశాలు ముగిసినసందర్భంగా ప్రియతమ ముఖ్యమంత్రి గారికి శుభాభినందనలు తెలియజేస్తూ బ్రాహ్మణ కార్పొరేషన్ ని ఏర్పాటు చెయ్యాలని ఇప్పటికే లబ్ధి పొందిన బ్రాహ్మణ విద్యార్థుల కు రెండో విడత ఫీజు రియంబర్స్ ఇవ్వాల్సి ఉంది. త్వరితగతిన బ్రాహ్మణ కార్పొరేషన్ ను గాని నెలకొల్పి పేద బ్రాహ్మణ విద్యార్థుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేద బ్రాహ్మణులు వివిధ వ్యాపారాలు చేసుకొనుటకు గత ప్రభుత్వం చేసిన మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా అవకాశం కల్పించాలని కోరుకుంటూ ఈనెల 29 న జరిగే బ్రాహ్మణ సమ్మేళనంలో అన్ని బ్రాహ్మణ సమూహాలు హాజరై ఏకతాటి పైకి రావాలని బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ సంఘం వారి పిలుపుమేరకు అన్ని బ్రాహ్మణగ్రూపులు ఏకమై ముందుకు కదిలిరావాలని,ఆరోజుకార్యక్రమానికి ప్రియతమ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఐటి అండ్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ సలహాదారు ఆర్కర్ గోపాల్ రావు.ఆ.బా.ప సంఘ అధ్యక్షులు సుశీల్ కుమార్ , జనరల్ సెక్రెటరీ డా.వింజమూరు సుధాకర్ తదితర బ్రాహ్మణ పెద్దలు అందరూ కూడా రవీంద్రభారతిలో హాజరు కానున్న సమావేశానికి మన సంఘం తరపున అధికంగా హాజరు కావాలని పిలుపు నిస్తూ రాబోవు ఎన్నికల్లో బ్రాహ్మణ దామాషా ప్రకారం ఎన్నికల్లో బ్రాహ్మణులకు సముచితస్థానం కల్పించాలని కోరుకుంటూ, పోచంపల్లి రమణారావు ప్రకటన లో అభ్యర్థించారు.



## అన్నదాతకు అండగా






కర్నూల్ నీలగిరి వార్త (13 డిసెంబర్)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్"జగన్మోహన్ రెడ్డి" ఆదేశాల మేరకు కర్నూల్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి" ఆధ్వర్యంలో జరిగిన అన్నదాతకు అండగా నిరసన కార్యక్రమం లో గౌరి గోపాల్ హాస్పిటల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు"ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" సోగనూర్ భీమి రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుట్ట రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు హవేలీ ఘనపూర్, మెదక్ మండలాల పర్యటన

### యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 13:
మెదక్,హవేలీ ఘనపూర్ మండలాల్లో చేయూత ఆర్థిక సహాయం కోసం యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఉదయం 11.30 నిమిషాలకు హవేలి ఘనపూర్ మండలంకు వస్తున్నారు.హవేలి ఘనపూర్ నుండి.12 గంటలకు మెదక్ మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన చింతకింది సురేష్ అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామానికి చెందిన పోచయ్య కూతురు మీనా వివాహానికి హాజరై పుస్తె మట్టెలు అందజేస్తారు. మధ్యాహ్నం 1.30 నిమిషాలకు చౌట్లపల్లి గ్రామంలో మామిండ్ల కృష్ణ ఆర్థిక సమస్యలతో పురుగుల మందు తాగి మరణించడం జరిగింది.వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్థారు.

# క్రిస్మస్ పండుగకు జికేఆర్ గార్డెన్‌లో చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ చేనేత వస్త్రములు, బంపర్ ఆఫర్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 13:

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలోని జీకేఆర్ గార్డెన్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా బంపర్ ఆఫర్ ఈనెల 20 వ తేదీ వరకు అతి తక్కువ ధరలకు చేనేత హస్తకళ హ్యాండ్లూమ్,హ్యాండీక్రాఫ్ట్స్ , చేనేత వస్త్రంలు,హస్తకళలు అతి తక్కువ ధరలకు అమ్మబడునని చేనేత హస్తకళ మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ దొరకని చేనేత వస్త్రములు మా షాపింగ్ మాల్ లో దొరుకునని ఆయన అన్నారు. గద్వాల్ శారీస్,బెంగాలీ, చెందేరి,ఢిల్లీ,ప్రొద్దుటూరు, మంగళగిరి,కలంకారి శారీస్,డ్రెస్ మెటీరియల్స్,బెడ్ షీట్స్,లుంగీలు,పొందూరు శారీస్,పోచంపల్లి బెడ్ షీట్స్,పట్టు సారీస్,బెనారస్ కోటా శారీస్,ఢిల్లీ కట్ వర్క్స్, బాంబే రెడ్మేట్స్,లాంటి చేనేత వస్త్రములు అతి తక్కువ ధరలో అమ్మబడునని ఆయన తెలిపారు.అలాగే(హస్తకళలు) కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాదు నుండి ముత్యాలు ఖాది, గ్రామోద్యోగ, ఆయుర్వేద ఔషధాలు,లెదర్ బ్యాగులు,జ్యూట్ బ్యాగులు, మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్, షరాన్ పూర్ వుడెన్ లాకర్స్, బ్లాక్ మెటల్,బ్రాస్,వైట్ మెటల్స్,ఎన్నో మరెన్నో రక రకాల పట్టు చేనేత హస్తకళ వస్తువులు చాలా అతి తక్కువ ధరకే మావద్ద లభించును అని మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు.ఇలాంటి చేనేత హస్తకళ తయారు చేసిన వస్తువులు ఎక్కడ కూడా దొరకవు అని ఆయన అన్నారు.

# సి ఏం ఆర్ ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వానికి చెల్లించాలని మిల్లర్లకు ఆదేశించారు

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
శుక్రవారం తన ఛాంబర్‌లో జిల్లా మిలర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడు తూ జిల్లా లో సి ఏం ఆర్ ధాన్యాన్ని ను వెంటనే ప్రభుత్వానికి చెల్లించాల్సిందిగా ఆదేశించారు. చెల్లించని వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే కాకుండా వానకాలం 2024-25 సంవత్సరానికి సీజన్ కు సంబంధించి వరి ధ్యానం సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు కేంద్రాల నుండి దిగుమతి చేసుకోవలసిందిగా కోరారు.దిగుమతి చేసుకున్న ధ్యానం కు వెంటనే మిల్లు యొక్క రసీదు అందజేయాలనీ ఆదేశించారు.సమావేశం లో డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం సివిల్ సప్లై విజయలక్ష్మి, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు..

# సినీ హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

### బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డి.ఆర్.టి.యు రాష్ట ఉపాధ్యక్షులు తెలంగాణ స్టేట్ టైగర్ భూమోల కృష్ణయ్య



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలుగు చలనచిత్ర ప్రముఖ హీరో జాతీయ అవార్డు గ్రహీత అల్లు అర్జున్ అరెస్ట్ ని, రిమాండ్ ని, తీవ్రంగా ఖండిస్తున్నామని, అల్లు అర్జున్ ని వెంటనే విడుదల చేయాలని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ భూమోల్ల .కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ సమ్మద్. లు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి. ప్రభుత్వం, పోలీసుల వైఫల్యాన్ని, కప్పిపుచ్చుకోవడం కోసం , అల్లు అర్జున్ అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. పుష్ప టు ప్రీమియర్ షోకు హాజరైన ఒక మహిళ, చనిపోవడం దురదృష్టకరమని, ప్రభుత్వం అందుకు నష్టపరిహాన్ని ఇవ్వాల్సింది పోయి, అల్లు అర్జున్ పై పోలీసులను ఉసిగొలిపి ,అక్రమంగా అరెస్టు చేసి, జైలుకు పంపడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ చనిపోయిన మహిళకు 25 లక్షల రూపాయలు చెల్లిస్తానని, తన కొడుకు వైద్య ఖర్చులు మొత్తం భరిస్తానని, వాళ్ల కుటుంబ పోషణను తనే బాధ్యత తీసుకొని చూస్తానని చెప్పినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినీ హీరోలపై , సిని ప్రముఖులపై, కక్షగట్టి అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం ఏంటని? ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ చూస్తే అన్ని రంగాల ప్రముఖులు బయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నాగార్జున ఫంక్షన్ హాల్ నీ కూల్చడం జరిగిందని, గుర్తు చేశారు. గతంలో ఉన్న. బిఆర్ పార్టీ ఎవ్వరినీ సతాయించ లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని, సినీ నటుడు అల్లు అర్జున్ నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ముఖ్యమంత్రి నవ్వుల పాలు ఖాయమన్నారు.

# మెదక్ చర్చి మహాదేవాలయం అభివృద్ధికి రూ 29 కోట్ల 18 లక్షల 50 వేలు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజొద్దిన్ మోల్ సాబ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 13:
మెదక్ పట్టణంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చి 25 డిసెంబర్ 2024 నాటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకొంటుందని ఈ మహాదేవాలయంను అభివృద్ధి పరుచుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 29 కోట్ల 18లక్షల 50 వేల రూ.మంజూరు చేసింది,మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర పర్యాటక మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు కు,నిధులు మంజూరికి కృషి చేసిన మన మెదక్ యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కు,నిధులు రావడానికి సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ కు,జిల్లా మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ కు మెదక్ ప్రజల తరపున ధన్యవాదములు తెలుపుతు న్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజొద్దీన్ మోల్ సాబ్ అన్నారు.అలాగే మెదక్ నియోజకవర్గంలోని కోంటూర్ చెరువు, కోంటూరు గ్రామంలో గల జామ మస్జీద్‌కు ఏడుపాయల దేవస్థానంకు పోచారం వన్యప్రాణుల అభయారణ్యం అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపారు.త్వరలోనే వీటన్నింటినీ అభివృద్ధి పథంలో ముందంజ వేస్తున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.గత పది సంవత్స రాలనుండి మెదక్ అభివృద్ధిని తెరాస ప్రభుత్వం పట్టించు కోలేదు,కానీ రాబోయే నాలుగు సంవత్సరాలు ఎమ్మెల్యే రోహిత్ రావు ఆధ్వర్యంలో మెదక్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల రవి,మంగ మోహన్ గౌడ్, అశోక్ రెడ్డి,కిషన్ గౌడ్, సలీం, ముజీబ్, జహంగీర్, సూఫీ, నాగిరెడ్డి, నాయక్, సంజీవ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆశీర్వాదం తీసుకున్న అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహు

### భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆశీర్వదించిన మంత్రి



ఎల్కతుర్తి మండలం నీలగిరివార్త ప్రతినిధి

హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన శనిగరపు సాహు గత రెండు నెలల క్రితం జరిగినటువంటి యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో శుక్రవారం రోజున హైదరాబాద్ లో రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని ఆశీర్వదించినటువంటి పొన్నం ప్రభాకర్ గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆశీర్వదించారని తెలిపారు. అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ ప్రజలకు ప్రజా పరిపాలన అందించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అన్ని హామీలు నెరవేర్చమని వ్యవసాయ రంగానికి24 గంటల తోపాటు ఎన్నికల్లో చెప్పినట్టుగా సన్న రకం ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ రూపంలో రైతులకు నగదును అందించడమైనదని అలా బోనస్ అందించడం చాలా సంతోషదాయకమైన విషయమని రైతులు సంతోషపడుతున్నారని తెలిపారు. సంక్రాంతి పండుగ పర్వదినాన రైతులకు కానుకగా ఇవ్వబోతున్నటువంటి రైతుబంధు ఎకరాకు 7500 అందించడం జరుగుతుందని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము వడ్డీలేని రుణములు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడం జరిగిందని నూతన సంవత్సర కానుకగా రైతు బంధుతో పాటుగా వృద్ధులు వితంతువులకు 4000 వికలాంగులకు 6000 అందించడం జరుగుతుందని ప్రతిపక్ష నాయకులు ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను చూసి జీర్ణించుకోలేక 9 సంవత్సరాలు పరిపాలన చేసి ఏ ఆకాంక్ష కొరకైతే పోరాడినామో అలా సాధించుకున్నటువంటి తెలంగాణలో తెలంగాణ తల్లి విగ్రహము అధికారికంగా చేపట్టకుండా చిన్నచూపు చూసి వదిలేసిందని కానీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారికంగా కవులు కళాకారులు మేధావులు ఆలోచన విధానాలతో డిసెంబర్ 9వ తారీఖున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తే జీర్ణించుకోలేక రాజకీయాలు చేస్తున్నారని అలాంటి మతిస్థితం కోల్పోయి చిల్లర రాజకీయం చేస్తున్నటువంటి వ్యక్తులకు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ..ప్రతిపక్ష నాయకులు ప్రజలకు అవసరమైనటువంటి విద్య వైద్యం సంక్షేమంలో అందించే విషయాలకు సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని అన్నారు.

# రాష్ట్రంలో హుజూర్నగర్ నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గాన్ని మారుస్తా



### చింతలపాలెం మండలమును అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా

### రాష్ట నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
రాష్ట్రంలో హుజూ ర్నగర్ నియోజకవర్గన్ని ఆదర్శ నియోజకవ ర్గంగా తీర్చి దిద్దుతా అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలో 20 కోట్ల రూపాయలతో నిర్మించే మల్లారెడ్డి గూడెం నుండి రామాపురం వరకు వయా రేవూరు 10 కి. మీ డబుల్ రోడ్డుకు జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో హుజూర్ నగర్ నియోజకవర్గంను ఇరిగేషన్, త్రాగు నీరు, రోడ్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, విద్య, వైద్యం అన్ని రంగాలలో ముందు ఉంచడం జరిగిందని ఇలాగే రాబోయే కాలంలో అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నిలుపుతానని 10 కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెరువు వరకు 7 కి.మీ డబల్ రోడ్డు, 26 కోట్లతో లింగగిరి నుండి కల్మల చెరువు వరకు 13 కి.మీ డబుల్ రోడ్డు, 23 కోట్లతో అమరవరం నుండి ఆలింగాపురం వరకు 11.50 కి.మీ డబుల్ రోడ్లు మంజూరు అయినవని, వీటిని త్వరలో శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ సీతారాం, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, అధికారులు,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భయంతో కాదు ఇష్టంతో చదువుకోవాలి

### మోటివేషనల్ స్పీకర్ అనిల్ కుమార్



నీలగిరివార్త హుజూర్ నగర్ రూరల్.
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా ప్రణాళికా బద్ధంగా చదివితే పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించవచ్చని మోటివేషనల్ స్పీకర్ చిట్టెంశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు, పోటీతత్వం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనీల్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదవాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఉంటారని, కాబట్టి విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాన్ని దృష్టిలో ఉంచుకొని, లక్ష్యసాధన దిశగా శ్రద్ధగా చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయవాణి, ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, శేషగిరి, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కొల్లూరి కిరణ్‌కు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.11,000/- జరిమానా

### జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 13:
మెదక్ జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యస్.మాట్లాడుతూ మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన మెదక్ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి పి.లక్ష్మీ శారద శుక్రవారం రోజు ఇట్టి కేసులో నిందితుడైన నేరస్థుడు కొల్లూరి కిరణ్ కు 5 సంవత్స రాల కఠిన కారాగార శిక్ష రూ.11,000/- జరిమానా విదించి నారని ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.నిందితుని వివరాలు కొల్లూరి కిరణ్ తండ్రి లింగం వయస్సు 24 సంవత్సరాలు,కులం ముదిరాజ్,గ్రామం బూరుగుపల్లి, మండలం హవేలీ ఘనపూర్,జిల్లా మెదక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,షేక్ ఫజల్ అహ్మద్,కేసు విచారణ అధికారులు.ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ శ్రీకాంత్,హవేలి ఘనపూర్ ఎస్.ఐ.ప్రస్తుత ఆఫీసర్ సత్యనారాయణ కోర్ట్ లైజనింగ్, కానిస్టేబుళ్లు బి.విట్టల్ ఎస్.ఐ కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్,వినయ్ కోర్ట్ కానిస్టేబుల్,పి.రవీందర్ గౌడ్ కానిస్టేబుల్,కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఈ సంధర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యస్.అభినందించారు.



భీమదేవరపల్లి, డిసెంబర్ 13 నీలగిరి వార్త న్యూస్ :
తెలంగాణ రాష్ట్రంలో వాహనదారులు ఎదుర్కొంటున్న జరిమానా విషయంలో పోలీస్ శాఖ భారీ రాయితీలు ప్రకటించింది. నాలుగు చక్రాల, ద్విచక్ర వాహనాల వినియోగదారుల కోసం వివిధ రకాలుగా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి రాయితీలు ప్రకటించింది. నాలుగు చక్రాల వాహనానికి 60% రాయితీ, మీ వాహనంపై ఉదాహరణకు 1000 రూపాయలు జరిమానా ఉన్నచో 400 రూపాయలు, ద్విచక్ర వాహనానికి 80%రాయితీ జరిమానా వెయ్యి రూపాయలు ఉన్నచో 200 రూపాయలు చెల్లాల్సి ఉంటుందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు మీ దగ్గరలో ఉన్న మీ సేవలో చలాన ద్వారా మీ వాహనం నెంబర్ పై ఉన్న జరిమానాను చెల్లించవచ్చని, ఈ అవకాశం 2024 డిసెంబర్26 నుండి 2025 జనవరి10 వరకు చెల్లించవచ్చని ముల్కనూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయిబాబు ఒక ప్రకటనలోహెలియజేశారు.

# వెంకన్న సన్నిధిలో ఘనంగా హనుమత్ వ్రతం



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి
మార్గశిర మాసం శుద్ధ త్రయోదశి నీ పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో వేంచేసి ఉన్న శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో శుక్రవారం మార్గశిర శుద్ద త్రయోదశి సందర్భంగా సంకట విమోచన ఆంజనేయ స్వామి వారికి విశేష ఫలరస సహిత పంచామృత అభిషేకం ను ఆలయ అర్చకులు ముడుంబై వెం కట రమణాచార్యులు తులసి వెంకట రమణాచార్యులు నిర్వహించినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. అభిషేక్షానంతరం ఆంజనేయ స్వామి వారికి సిందూర పూజ, విశేష వస్త్ర, పుష్ప అలంకరణ , వడమాల, అప్పాల మాల సేవలు నిర్వహించారు .ఉదయం 10 గంటలకు హనుమత్ వ్రతం ను పంపానది జలఆహ్వాన కలశ పూజ, సువర్చల సహిత సపరివార దేవాతా ఆహ్వానం ను చేసి హనుమత్ వ్రతం ను ఘనంగా నిర్వహించారు.అనంతరం మహా నివేదన , మంత్రపుష్పం, మంగళ నీరాజనం చేశారు భక్తులకు త్రీర్థ ప్రసాదాలు వినియోగం చేశారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవిత్రమైన వృత్తిలో ఉండి పాడుపనులు ఏంటి

### ఫోక్సో కేసు అయి జైలుకు వెళ్లిన తీరు మారలే...

### ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెస్తున్న కీచక ఉపాధ్యాయుడు.

### విద్య బుద్ధులు నేర్పాల్సిన వాడు బుద్ధిలేని పనులు చేస్తున్న విద్యాశాఖ ఏం చేస్తున్నట్లు

### ఇలాంటి వాడిని కఠినంగా శిక్షించాలని వికారాబాద్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్ డిమాండ్.

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థి ల పట్ల వికృత చేష్టలు చేసిన ఉపాధ్యాయుడు కిష్టయ్య పైన విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలి లేదంటే జిల్లా విద్య శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాం... సమాజానికి విద్య బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు వికృత చేష్టలు చేయడం పట్ల విద్యార్థి సంఘాలు, తీన్మార్ మల్లన్న టీం తీవ్రంగా మండిపడుతుంది , గతంలో ఈ కీచక ఉపాధ్యాయుడు నవపేట్ లోని ఆర్క తల గ్రామంలో విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుకు అప్పట్లో ఫోక్సోకేసు నమోదు అయినట్లు జిల్లాలోని మండల పలు గ్రామాలలో తెలిసిన విషయమేనని పేర్కొన్నారు. అయినా ఈ ప్రబుద్ధుడి వికృత చేష్టలు మారడం లేదు కాబట్టి ఇతని ఉపాధ్యాయ వృత్తి నుండి సర్వీస్ నుంచి తొలగించాలని విద్యాశాఖను ప్రభుత్వాన్ని తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఘనపురం శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నారు... జైలుకుపోయిన తీరు మారలే కాబట్టి ఇతనికి కఠిన కారాగార శిక్ష వేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

## జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఆల్ ఇండియా నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ జట్లు ఎంపిక



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ జట్లను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ దిలీప్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ యొక్క ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జైపూర్ లోని సురేష్ జ్ఞాన్ విహార్ యూనివర్సిటీలో జనవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్‌లో ఈ యొక్క జట్లు పాల్గొంటాయని ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ తెలిపారు. ఈ యొక్క సెలక్షన్స్ కు చీఫ్ సెలెక్టర్‌గా డాక్టర్ ఎస్ సోమేశ్వర్ కుమార్ వ్యవహరించడం జరిగింది . వివిధ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్లు మరియు 60 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## సైబరాబాద్ పోలీస్ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వంకి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

విషయం: దళిత మహిళలను కొట్టి చీరలు లాగి అవమానించి, వాళ్ళ ప్రైవేటు పార్ట్స్ పై చేతులేసి అవమానించిన దోషులను అరెస్టు చేయుట గురించి..

మేము తమరులకు చేయు మనవి జగద్గిరిగుట్ట పోలీస్ సర్కిల్ పరిధిలోని ఏళ్ళమ్మబండ 4%ష్ట్ర% ఎస్టేట్ విలేకర్ల కాలనీలోని సర్వే నంబర్ 57లో ప్రభుత్వ భూమి గత 30 సంవత్సరాల నుండి దళితులు, బిసి లు, ఇతర కులాలు ఇండ్లు కట్టుకుని ఈ ఫోర్త్ ఎస్టేట్ కాలనీ జీవిస్తున్నారు. వీటికి కరెంట్ మీటర్లు, రోడ్లు కూడా అన్నాయి. మంచి నీళ్ళ నల్లాలు కూడా ఇచ్చారు. అయితే పేదవర్గాలు జీవిస్తున్న సర్వే నంబర్ 57 ప్రభుత్వ భూమి మాదని వేంకటేశ్వర రావు (వెలుగు పేపర్ రిపోర్టర్) తేదీ: 06-12-2024 నాడు అర్ధ రాత్రి ఉదయం 2 గంటలకు సర్వే నంబర్ 57 ఫోర్త్ ఎస్టేట్ కాలనీ లో ఇండ్లు కట్టుకుని జీవిస్తున్న %ాజ% కులానికి చెందిన మంజుల, లింగమ్మ (45), మాదిగ కులానికి చెందిన ఈ ఇద్దరు మహిళలను వేంకటేశ్వరరావు మరియు ఇతని గుండాలు దాడి చేసి కొట్టారు. మహిళలని చూడకుండా ఒంటిమీద గుడ్డలు లాగి, ప్రైవేట్ పార్టులమీద చేతులు వేస్తూ అవమానించి కొట్టారు. ఇండ్లు కూల్చారు. మహిళను కొట్టిన వ్యక్తుల మీద సరైన సెక్షన్లను పెట్టి వారిని అరెస్టు చేసి శిక్షించాలని కోరుచున్నాము. విచారణకు వచ్చిన ఏసిపి హనుమంతరావు భాదిత దళిత మహిళలని ఇక్కడి నుండి ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరించారు, %ాజూ% ఈ కేసును సక్రమంగా విచారణ చేసి దోషులను 74 ఆఫ్ బి ఎస్.ఎన్ 3(1) %స్త్ర% ఆఫ్ ఎస్ సి ఎస్టి ఆక్ట్ కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని దేవని సతీష్ మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 13):



ఇద్దరు కొట్టుకుంటే ఒక్కరు మాత్రమే గెలుస్తారు. ఇరువురు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని నానుడి, వివిధ కేసులలో కక్షిదారులుగా ఉన్న వారు నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులను రాజీ చేసుకోగలరని హయత్ నగర్ ఠాణా హౌస్ అదికారి పి.నాగరాజు గౌడ్ సూచించారు.జాతీయ లోక్ అదాలత్ లో కేసులను రాజీచేసుకోవాడానికి ఎలాంటి ఖర్చు ఉండదన్నారు.

## రాయిపాడు గ్రామంలో నిర్మించే ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దు చేయాలి

**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఎన్ ఎమ్ కె వ్యతిరేక పోరాట సమితి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

మోతే మండలంలోని రాయపాడు గ్రామంలో నిర్మించే ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దు చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి ఎన్ ఎమ్ కె వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్,సిపిఐ సినియర్ నాయకులు దంతాల రాంబాబు, ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, చామకూరి నర్సయ్య, దళిత మహాసభ రాష్ట్ర నాయకుడు వెంకట్ యాదవ్, సిపిఐ ఎం ఎల్ రాంచంద్రన్ బాలస్వామి

మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీ వలన నీరు గాలి కలుషితం అయ్యే పరిస్థితి ఉన్నదని, అలాగే ఆహార ఉత్పత్తుల కొరత కూడా ఏర్పరుచున్నదని అన్నారు. కలుషితమైన నీటి మూలంగా పంట పొలాలు దెబ్బ తినడమే కాకుండా , ప్రజలు అనారోగ్యం బారిన పడతారని, అమెరికాలో కూడా ఈ ఫ్యాక్టరీల వలన ప్రజలకు అనేక నష్టాలు జరిగినట్లు ఆ దేశ వార్షిక నివేదికలో వివరించాయని అన్నారు. మన రాష్ట్రంలో నిర్మల్ జిల్లా దిలావత్ పూర్ లో నిర్మించే ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజల ఆందోళనతో ప్రభుత్వం రద్దు చేసిందని, చిత్తనూర్ లో నడుస్తున్న ఫ్యాక్టరీ వలన అనేక నష్టాలు జరుగుచున్నవని, దీర్ఘకాలిక వ్యాధులతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పోచి ఉన్నది కాబట్టి రైతులు ప్రజలకు నష్టం జరిగే రాయపాడులో నిర్మించే ఎన్ ఎమ్ కె ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దుచేసి ప్రజలను రైతులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి,పోరడ్ల దశరథ, బొల్లె వెంకన్న, నజీర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫేర్ ఎంతగానో ఉపయోగపడుతుంది

**శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**







నీలగిరి వార్తలు వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో సైన్స్ టెక్నాలజీ అనేవి మనుషుల జీవితాలలో భాగం అయ్యాయాన్నారు. ఈరోజు మనం ఉపయోగిస్తున్న, వాడుతున్న ప్రతి వస్తువు పరిశోధనల ద్వారా ఆవిష్కరించబడ్డాయని తెలిపారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచనలు చేయాలని అప్పుడే మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. న్యూటన్, ఐనిస్టీన్, సివి రామన్ ఇలా డిఫరెంట్‌గా ఆలోచనలు చేసి గొప్ప శాస్త్రవేత్తలు అయ్యారని వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఆవిష్కరణలకు అంతం లేదని ప్రస్తుతం వాడుతున్న వాటికంటే ఇంకా ఆధునిక సౌకర్యవంతమైన వస్తువులు వస్తే వాటికి డిమాండ్ ఉంటుందని ఆయన చెప్పారు. కార్లు, కంప్యూటర్లు, ఫోన్, ఇంటర్నెట్, విమానాలు ఇలా ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రతి సంవత్సరం అడ్వాన్స్ మోడల్స్ కూడా వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. బ్లాక్ అండ్ వైట్ టీవీ స్థానంలో కలర్ టీవీలు వచ్చాయని ఇప్పుడు ప్లాస్మా టీవీ లు, వాల్ పేపర్ టీవీ లు వస్తున్నాయన్నారు. గతంలో ల్యాండ్ లైన్ ఫోన్ ఉండేది తర్వాత కీ పాడ్ ఫోన్, ఇప్పుడు స్మార్ట్ ఫోన్, భవిష్యత్తులో ఇంకా ఎంత ఆధునికం అవుతుందో చూడాలని ఆయన తెలిపారు. మీరు కూడా ప్రస్తుతం కాకుండా భవిష్యత్తులో ఎలా ఉండాలి, ఎలాంటి వస్తువులు ప్రజలకు ఉపయోగపడుతాయని ఆలోచించాలని అవి ఇప్పటి కన్నా మెరుగ్గా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ భూమి మీద మనుషులే కాదు జలచరాలు, చెట్లు అన్ని ఉన్నాయి. జంతువులు, పక్షులు

కాలుష్యంతో వాతావరణంతో వాటి మనుగడ దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యాన్ని కంట్రోల్ ఎలా చేయాలి అని మీరు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయినా వుందని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో తక్కువ నీటితో పంటలు ఎలా పండించాలి, రైతులకు మంచి దిగుబడులు వచ్చే విదంగా పరిశోధనలు చేసి రైతులకు మేలు చేయాలని ఆయన కోరారు.

విద్యార్థిని , విద్యార్థులు మంచిగా చదువుకుని గొప్ప సైంటిస్టులు కావాలని, అందరికీ ఉపయోగపడే మంచి ఆవిష్కరణలు చేయాలని కోరుకుంటూ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సభాపతి శుభాకాంక్షలు తెలిపారు.

**విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత: సభాపతి ప్రసాద్ కుమార్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఏకంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనం అందించడంతోపాటు కాస్మెటిక్ చార్జీలు, మెరుగైన దుస్తులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ విద్యకు ప్రాధాన్యతలో భాగంగా 200 కోట్లు వ్యయంతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలకు ప్రభుత్వం పూనుకుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో వైజ్ఞానిక సైన్స్ కేంద్రాన్ని ప్రారంభించుకుందామని సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకుంటూ ఉన్నత శిఖరాలను అధిగమించాలన్నారు. సైన్స్ ను గమనిస్తే ఎన్నో విషయాలు బోధపడుతాయని ఆయన అన్నారు. వసతి గృహాల్లో, పాఠశాలల్లో పిల్లలు సురక్షితంగా ఉండేందుకు మంచి వాతావరణం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా 23 కోట్ల రూపాయల వ్యయంతో 786 పాఠశాలల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, మిగతా 216 పాఠశాలలో పూర్తి దశకు చేరుకున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు గురుకుల పాఠశాలలో 88 లక్షల భయంతో మరమ్మత్తుల పనులను చేపట్టడం జరిగిందని కలెక్టర్ అన్నారు. 398 వైజ్ఞానిక ప్రదర్శనలో 2 వేల మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అతిధుల చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, వేను గోపాల్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, ప్రిన్సిపల్ సాయిలత, జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్, ప్రైవేట్ పాఠశాల రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి, వైజ్ఞానిక ప్రదర్శనల న్యాయ నిర్ణీత ముత్తారెడ్డి, వివిధ కళాశాలల, పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని ఆదేశించారు



**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం సమీ కృత కార్యాలయ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పై సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతంలో వచ్చిన దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తిచేయాలని అన్నారు. ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని, ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పరిశీలించవచ్చని తెలిపారు.

దరఖాస్తుదారు బిపిఎల్ కార్డు వర్గం , ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం, చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల,బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించటలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేసే విధానం పై అవగాహనా కల్పించారు.

ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్లు, వార్డ్ ఆఫీసర్స్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థులలో ప్రతిభను గుర్తిస్తాయి

**చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య...**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య**





నీలగిరి వార్తలు వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్

చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీ.ఎం కప్ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద జేసిన స్థానిక శాసనసభ్యులు కాలేయాదయ్య .

ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఆటలు క్రీడల ప్రాముఖ్యత, యుగాలుగా, క్రీడలు ఆరోగ్యంగా ఫిట్‌గా ఉండటానికి ఒక మార్గంగా పరిగణించబడుతాయి, కానీ అది అంతకు మించినది. నేడు, విద్యార్థుల మొత్తం ఎదుగుదలకు అభివృద్ధికి క్రీడలు చాలా అవసరం. వివిధ క్రీడలు ఆడటం వలన జట్టుకృషి, నాయకత్వం, జవాబుదారీతనం, సహనం ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పించడంలో వారికి సహాయపడుతుందిజీవిత సవాళ్లను ఎదుర్కొనేందుకు వారిని సిద్ధం చేస్తుందని అన్నారు..

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ గీతా సింగ్ నాయక్ , సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్ పి రామ్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టి శేఖర్, ప్రకాశం, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి , మాజీ సర్పంచ్ పి . భీమ్ రెడ్డి , కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## వంట వార్పు కార్య క్రమం విజయవంతం చెయ్యాలి



నీలగిరి వార్త గరిడేపల్లి :

16 17 తేదీలలో కలెక్టర్ కార్యాలయాల ముందు మధ్యాహ్నం భోజన కార్మికుల వంట వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కే యాకుబ్ కోరారు .శుక్రవారం మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కీ వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులను ప్రభుత్వం పట్టించుకోట్లేదని తద్వారా వారు అనేక సమస్యలు గురి అవుతున్నారని అన్నారు ఏజీన్సిలకు కనీసం వేతనం 26వెల రూపాయిలు ఇవ్వాలని అలాగే గ్యాస్ అందించాలని మెనూ చార్జెస్ పెంచాలని మాస్కులు యూనిఫామ్ ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచి వారిని ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమలో అంజయ్య లలిత మంగమ్మ లక్ష్మి విరమ్మ వెంకటమ్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుప్పలి ఆనంద్ కుమార్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నామని ప్రధానోపాధ్యాయుడు తుప్పలి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం చల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు విద్యా బోధన చేశారని ప్రధానోపాధ్యాయుడు తుప్పలు ఆనంద్ కుమార్ అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులై చాలా చక్కగా, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ దస్తయ్య శ్రీనివాస్ స్కానిజర్ బాలయ్య విద్యార్థి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లా స్థాయి పోటీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి,

తేదీ:16.12.2024, అథ్లెటిక్స్,బ్లాక్ గ్రౌండ్, వికారాబాద్ 17.12.2024, వాలీబాల్ , బిలర్డ్ , స్నాక్కర్,బ్లాక్ గ్రౌండ్ వికారాబాద్

18.12.2024 ఖో ఖో, బాడ్మింటన్, %ఎష్ట్రవం%,,ఇండోర్ స్టేడియం, పరిగి

19.12.2024 కబడ్డీ. , జడ్పిహెచ్ఎస్,కొడంగల్,

20.12.2024 నెట్ బాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, బేస్ బాల్, ఫుట్బాల్, ఎస్టి మార్ట్స్ స్కూల్, తాండూర్ ,

21.12.2024 ,జూడో, వుషు, సైక్లింగ్, యోగ.కిక్ బాక్సింగ్, స్టేడియం గ్రౌండ్ పరిగి.

మండల కేంద్రములలో జరిగిన సీఎం కప్ పోటీలలో గెలిచిన /సెలెక్ట్ చేయబడిన టీంలు పై న తెలిపిన తేదీలలో /ఆయా ప్రదేశాలలో వారి యొక్క ఆధార్, ఫోటోలు, బోనఫైడ్ కాపీల తో పాటు సంబంధిత కేంద్రములో ఉదయము 9.30 ఏఎ కు రిపోర్ట్ చేయవలసిందిగా విజ్ఞప్తి.

## 14న లోక్ అదాలత్..

**రాజి మార్గమే రాజా మార్గం**

**పాలకవీడు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోండి:**

**ఎస్ ఐ లక్ష్మీ నరసయ్య**

నీలగిరి వార్త పాలకీడు



జాతీయ లోక్ అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకవీడు మండల ఎస్ ఐ లక్ష్మి నరసయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14 తారీకు శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారని కావున మండల ప్రజలకు ఇదొక సువర్ణ అవకాశం అని కోర్టులో ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న కేసులను రాజీ చేసుకొని, కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ ఆదాలత్ పనిచేస్తుంది అని తెలిపారు. అధిక సంఖ్యలో క్రిమినల్, సివిల్ బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోక్ ఆదాలత్ లో పరిష్కరించుకోవాలని, రాజీ మార్గమే రాజమార్గం అని ఎస్ ఐ లక్ష్మీ నరసయ్య సూచించారు.

## 16న అయ్యప్ప స్వామి మూడవ పడిపూజ మహోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో ఈనెల 16 సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి మూడవ పడిపూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక కోదండ రామాలయంలో పడిపూజ మహోత్సవ కరపత్రములు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పగిడిమర్రి నాగరాజు పున్న శ్రీను మసన మణిదీప్ మాకు చంద్రమౌళి గాజుల వినయ్ ఉన్న పున్నవెంకటేష్ చెరుపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం

### గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

కామారెడ్డి జిల్లాలోని సీఎం కప్ బిక్నూరు మండల స్థాయి ఆటల పోటీలలో క్రీడలలో వాలీబాల్ లో ప్రథమ స్థాయి బహుమతి గెలుచుకున్న జెడ్ పి హెచ్ ఎస్ తిప్పాపుర్ విద్యార్థులను మొదటగా అభినందించి విద్యార్థులకు బహుమతి ఇస్తున్న కామారెడ్డి జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే చదువుతోపాటు క్రీడాలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ జిల్లా అధ్యక్షులు, పుల్గం రాఘవ రెడ్డి ఉపాధ్యాయులు , హెచ్ఎం గడ్డం యాదగిరి, ఫయాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన వివాహిత

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణానికి చెందినటువంటి సోమినేని మౌనిక వయస్సు 30 సంవత్సరాలు తను గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతోంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్ర వారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో కడుపునొప్పి భరించలేక తన యొక్క చీరతో ఫ్యానుకు ఊరేసుకొని చనిపోయింది ఆమె యొక్క తండ్రి ఫోన్శెట్టి తిరుపతి ఫిర్యాదు మీరు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది అని సిఐ వీరప్రసాద్ తెలిపారు మృతురాలి కి భర్త చిన్న పిల్లలు ఉన్నారు.

## పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ , మాజీ మున్సిపల్ చైర్మన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన 4వ వార్డు (కొత్తపల్లి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ నాయక్ మనవడు యజ్ఞేష్ నాయక్ మొదటి పుట్టినరోజు వేడుక కొత్తపల్లి గ్రామంలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఆహ్వానం మేరకు ఈ వేడుకలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని చిన్నారున్ని ఆశీర్వదించారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ ఎంపీటీసీ సంతోష్, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, వెల్లుట్ల సంతోష్ కుమార్, సబ్దల్పూర్ సాయిబాబా గౌడ్, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ (బోర్వెల్) గంగారం, ప్రకాష్ నాయక్ తదితరులున్నారు.

## బాపూజీ వచనాలయం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం



నీలగిరి వార్తలు నిజాంబాద్:-

నిజాంబాద్ జిల్లా కేంద్రంలో ప్రసిద్ధి చెందిన బాపూజీ వచనాలయం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. నూతన కార్యవర్గంలో భక్తవత్సలం అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించిన విషయం తెలిసింది. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి పులి జైపాల్, నారాయణ, కార్యదర్శి మీసాల సుధాకర్ రావు, కోశాధికారి గంగాధర్ రావు, కోవూరు జగన్, సంపత్ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అభిషేకం మహా పడిపూజ మహోత్సవం





### ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో చిలువేరు చంద్రమౌళి గురుస్వామి పెండెంకర్ నాగేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి శరణు ఘోషతో 18 మెట్లకు పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి కీర్తనలు భజనలు గాయకులతో స్వామివారి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన అయ్యప్ప స్వాములతో దేవాలయం మారు మోగింది. హాజరైన భక్తులు స్వామివారికి పంచామృతాలతో పూలతో అభిషేకాలను నిర్వహించారు. అభిషేకధాత రాచమల్ల వెంకటేశ్వర్లు ,(ఆర్ వి టి) మహా పడిపూజ దాత సోమ నరేందర్ ,అన్నప్రసాదాతలు లకుమారపు మల్లయ్య , గుండా రాజారావు, పూల దాతలు బండారు అశోక్ శోభ, గోవిందు సైదులు పాల్గొనగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదేళ్ల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు పానుగంటి మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు, నీల సంజీవ్ కుమార్ ,మహా పడిపూజ కు సహకరించిన దాతలు ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

### ఉగ్రవాదులను ఉద్యమకారులుగా, రైతులను ఉగ్రవాదులలా చూడడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదు

### రైతులకు బేడీలు వేయటం సిగ్గు చేటు

### రేవంత్ రెడ్డి పాలనకి, కెసిఆర్ పాలన కి తేడా ఏమీ లేదు

### మారింది పాలకులు మాత్రమే పాలన కాదు

### దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమంలో బీజేపీ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

లగచర్ల రైతులకు బేడీలు వేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రం లోని బస్టాండు వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదులను ఉద్యమకారులుగా, రైతులను ఉగ్రవాదులలా చూడడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదనీ అన్నారు. లగచర్ల ఘటనలో అక్రమంగా అరెస్టయి జైల్లో ఉన్న గిరిజన రైతుకి గుండెనొప్పి రావడంతో, తనను ఆసుపత్రికి తీసుకెళ్ళేందుకు ఉగ్రవాదులకు వేసినట్టు బేడీలు వేసి తీసుకెళ్ళడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రైతులకు బేడీలు వేయటం సిగ్గు చేటు అని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనకి, కెసిఆర్ పాలన కి తేడా ఏమీ లేదనీ మారింది పాలకులు మాత్రమే పాలన కాదనీ ప్రజలకి అర్థం అవుతుందని అన్నారు. గత ఎన్నికల్లో కెసిఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందనీ జోస్యం చెప్పారు. కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తీవ్ర రైతు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేణు, రవీందర్, రాజు, రజినీ కాంత్, రాజేష్, రాజగోపాల్, సాయి, గోవర్ధన్, మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా మరియు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులుగా పోలాస నరేందర్ నియమాకం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య

కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ గా మరియు రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు ఈ రోజు మున్నూరు కాపు సత్రం లో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య గారు నియామక పత్రాన్ని పోలాస నరేందర్ కి అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా పట్టణ మండల గ్రామాల కమిటీలను వేయు బాధ్యతలను అప్పగించడం జరిగింధని బీసీల ఐక్యత కొరకు బీసీల సంక్షేమం కొరకు బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్య ఉపాధి పరంగా కృషిచేయాలని రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య కోరారు జనాభా ప్రాతిదికన బీసీల సంక్షేమం కొరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన పొలాస నరేందర్‌ను కొండ దేవయ్య శాలువా తో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య కి అలాగే నియమాకనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు బీసీల సంక్షేమం కోసం కృషిచేస్తానన్నారు ఇట్టి కార్యక్రమంలో వివిధ కూలసంఘాల నాయకులు మారం కుమార్ ఇప్పపూల అజయ్ కొండ కనుకయ్య కాన్సిలర్స్‌తో పాటుగా మైలారము రాము కూరగాయల కొమురయ్య, ఇళ్ళందుల వెంకటేశం రామస్వామి గౌడ్ తుపుకారి సత్తయ్య దువ్వాక గంగాధర్ సాగరం రాజు ఉయ్యాల భూమయ్య కనపర్తి సుధాకర్ కుంభం రవీందర్ కత్తురోజు జ్ఞానేశ్వర్ దురిశెట్టి నాగరాజు కూర రవీందర్ మ్యాన రాజేష్ చింతలటానం దేవయ్య ఉప్పుల భూమయ్య గోనెల సత్తయ్య గౌడ్ ఎన్నం ఎల్లయ్య పిట్టల అంజి ఓన్నారపు దేవయ్య శ్రీధర్ లతో పాటు పలువురు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నాగిరెడ్డిపేట మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ రావు ఠాగూర్

నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:



నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు ఠాకూర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరి గింది. ఇంటి వద్దకి లబ్ధిదారుల యొక్క చెక్కులను పంపించినందుకు లబ్ధిదారులు ప్రత్యేకంగా ఎల్లారెడ్డి గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది .గడిచిన కాలంలో చెక్కులకు తిరగాలంటే కాళ్లు అరిగిపోయేవని కానీ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి చెక్కులైనను గాని లబ్ధిదారుల వరకు వారి యొక్క ఇంటి వరకు చేర్పిస్తున్నటువంటి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. నాగిరెడ్డిపేట గ్రామానికి గాని 9 చెక్కులు పంపించినందుకు నాగిరెడ్డిపేట మండల వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఠాగూర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్ ఏఎంసీ డైరెక్టర్ నాగేశ్వర్ మన్నే వెంకట్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### దేవరకొండ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జరుపల లక్ష్మీ తిరుపతి అన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్టీలకు సముచితమైన స్థానం ఇవ్వడం కోసం బాలునాయక్ మంత్రి పదవి ఇవ్వాలని ఆమె తెలిపారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని రాబోవు రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీకి విధేయతలుగా ఉంటారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచులను కైవసం చేసుకోవడానికి బాలు నాయక్ సంసిద్ధంగా ఉన్నారని సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు .మంత్రివర్గంలో చోటు కల్పించి గిరిజన సామాజిక వర్గానికి అండగా ఉండాలని ముఖ్యమంత్రిని కోరారు.

## జిల్లా ప్రాథమిక పాఠశాల, బాలికల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 27వ వార్డులోని ముధం కాలనీలో అకస్మాత్తుగా జిల్లా బాలికల ఉన్నత పాఠశాల, మండల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది కలగకుండా చూడాలనేదే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కోరిక, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని ఆదేశించారు. అలాగే మెనూ ప్రకారం భోజనాన్ని ఆకు కూరగాయలను,గుడ్లు,పప్పు, ఉండేటట్టు చూడాలని పాఠశాల సిబ్బందికి మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్లయ్య,పట్టణ కౌన్సిలర్ పిడుగు మమతా సాయిబాబా,పాఠశాల వాయిస్ ప్రిన్సిపాల్, సావిత్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోరీ

### నిందితుల రిమాండ్

ఎల్లారెడ్డి పట్టణం కు చెందిన బత్తుల హరికృష్ణ తన యొక్క బండి సిబి యూనికాన్ తేదీ 11 డిసెంబర్ తన ఇంటి ముందు పార్క్ చేయగా ఉదయం సరికి తన బండిని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినారు అనే ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన ఎల్లారెడ్డి పోలీసులు అట్టి దొంగతనంకు పాల్పడిన దొడ్ల గోపాల్ మరియు ఎర్ర అశోక్ జలాల్పూర్ ను ఈ రోజు పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లుగా తెలిపారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి..



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్-హిమబిందు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్-హిమబిందు దంపతులు వారి పెళ్లిరోజును పురస్కరించుకొని శుక్రవారం వారి ఇంటి పరిసరాల్లో మామిడి మొక్కను నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు వారి పెళ్లిరోజు సందర్భంగా ఆలయ సిబ్బంది పట్టణ ప్రముఖులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈసీ మెంబర్‌గా గెలిచిన పత్రం తీసుకుంటున్న కొవ్వూరు జగన్




నీలగిరి వార్త నిజాంబాద్:-
సుప్రసిద్ధ నిజాంబాద్ బాపూజీ వచనాలయం జరిగిన ఎలక్షన్లో ఈసీ మెంబర్ గా గెలిచిన కొవ్వూరి జగన్ ఈరోజు ఎలక్షన్ అధికారి బాపూజీ వచనాలయంలో ఈసీ మెంబర్ గా గెలిచినట్టుగా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది .తదనంతరం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## ఆర్పీలకు సంఘీభావంగా మద్దతు తెలిపి అక్రమ అరెస్టులను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణంలో ఆర్పీలు లకు 8 నెలలుగా వేతనాలు చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయించు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేతనాలు అడిగినందుకు ఆర్పీ లను శుక్రవారం ఉదయం 5:00 గంటలకే మహిళలు అని చూడకుండా అక్రమ అరెస్ట్ చేసిన వేములవాడ పోలిసులు ప్రజాపాలన పేరిట ప్రజా నిర్బంధ ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి ఆరెస్ట్ చేసిన ఆర్పీలకు సంఘీభావం గా మద్దతు తెలిపి ఆక్రమ ఆరెస్ట్ లను ఖండించి వారి న్యాయమైన డిమాండ్లను నేరవేర్చలనీ నిలదీసిన పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థం మాధవి రాజు గోలి మహేష్ మారం కుమార్ నిమ్మశెట్టి విజయ్ జోగిని శంకర్ వాసాల శ్రీనివాస్ ముద్ర కోల వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పత్తి పంటను జిన్నింగ్ మిల్లులో వెంటనే కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
రైతులు పండించిన పత్తి పంటను జిన్నింగ్ మిల్లులో వెంటనే కొనుగోలు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలో సిసిఐ కృష్ణ నేచురల్ ఫైబర్ ప్రైవేటు లిమిటెడ్ జిన్నింగ్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన పత్తి నీ తేమశాతం పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. పత్తి విక్రయ చెల్లింపులో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని అడిగారు. రైతులకు చెల్లింపుల విషయాన్ని సీసీఐ ఇన్చార్జి నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిన్నింగ్ ప్రాసెసింగ్, బెల్ ప్రాసెసింగ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, కార్యదర్శి రాం నాథ్ రావు, తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీఓ రాణీ, ఎంపీఒ వెంకట నరసయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఇంటి పెరట్లో గంజాయి పెంపకం చేస్తున్న వ్యక్తి అరెస్ట్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సులభంగా డబ్బు డబ్బు సంపాదన కోసం ఇంటి వాకిట్లో సిరిమల్లె చెట్టు అనే తరహాలో ఒక వ్యక్తి తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు . వివరాల్లోకి వెళ్ళితే సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో లోని శాయంపేట ప్రాంతంలో నివాసం వుంటున్న అట్ల వెంకట నర్సయ్య (72), వ్యవసాయంకూలీగా పనిచేస్తూనే మరింత సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇది కోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్ధమైనాడు. నిందితుడు గంజాయి మొక్కలను పెంపకం చేపట్టినట్లుగా యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు సమాచారం రావడంతో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివ కేశవులు గంజాయి పెంపకం చేస్తున్న ఇంటిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేయడంతో ఇంటి పెరట్లో గంజాయి మొక్కను గుర్తించి. సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని.. సుబేదారి పోలీసులకు అప్పగించడమైంది. నిందితుడి పై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ తనిఖీల్లో ఆర్. ఎస్.ఐలు పూర్ణ, మనోజ్ నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 15ఏండ్ల క్రితమే రమేష్ బాబు దేశ పౌరుడు కాదని నేను చెప్పిందే నిజమైంది

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
15ఏండ్ల క్రితమే రమేష్ బాబు దేశ పౌరుడు కాదని నేను చెప్పిందే నిజమైంది నాతో పాటు నడిచి నాకు అండగా నిలిచిన మిత్రులకు శ్రేయోభిలాషులకు నియోజకవర్గ ప్రజలకు ఆనాటి సిఎం రాజశేఖర్ రెడ్డి ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రులు రత్నాకర్ రావు జీవన్ రెడ్డిలతో పాటు కేంద్ర మంత్రులకు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు నేను చేసిన 15 ఏళ్ల ధర్మ పోరాటంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరితో పాటు నేను చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రపంచానికి తెలియజేసిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు నాకు తెలిసి ప్రపంచ చరిత్రలోనే ఇలాంటి కేసు నమోదు కాలేదు రమేష్ బాబుది లా మేకర్ చరిత్ర కాదు లా బ్రేకర్ చరిత్ర ఇంత జరిగినా తీర్పు హేతుబద్ధంగా లేదు నన్ను నిరాశపరిచిందని రమేష్ బాబు అంటున్నాడు నేను ముమ్మాటికి భారతదేశ పౌరుడిని అని అంటున్నాడ ఇప్పటికీ 45 సార్లు రమేష్ బాబు జర్మనీ పౌరుడని నిరూపించ బడింది అయినప్పటికీ ఇంకా ఆయనకు బుకాయింపు ఎందుకో
రమేష్ బాబు భారతదేశాన్ని మోసం చేస్తున్నారు తప్పితే జర్మనీ కాదు నేను చేసిన పోరాటం వల్ల 2013లో రమేష్ బాబు భారతదేశ పౌరసత్వం తీసుకున్నాడు.
రమేష్ ఏనాడు పౌరసత్వం తీసుకున్నాడో ఆనాడే నేను నైతికంగా గెలిచాను జర్మనీని ప్రేమిస్తూ భారతదేశాన్ని నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నాడు
2013 నుండి 2023 వరకు ఆయన ఓసిఐ కార్డు కలిగి ఉన్న మాట నిజం కదా 2019లో మళ్లీ ఒకసారి జర్మనీలోని బెర్లిన్ లో ఓసిఐ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాడు ఇక్కడ ఎమ్మెల్యే అని చెబుతూ అక్కడ ప్రొఫెసర్ అని చెప్పుకునే వాడు నాలుగు సార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలను మోసం చేసి అడ్డంగా దొరికిపోయిన దొంగ రమేష్ బాబు తీరుతో ఆయన వంశానికి ఆయన తల్లిదండ్రులకు చెడ్డ పేరు తీసుకువచ్చాడు నేను రోల్ మోడల్ ఛాంపియన్ అని చెప్పుకున్న రమేష్ బాబు చేసింది తప్పని 3మెన్ కమిటీ కూడా నిర్ధారించింది రమేష్ బాబు జర్మనీ పౌరుడైనని కేంద్ర హొంశాఖ మూడుసార్లు చెప్పింది .అయినప్పటికీ నేను ఎలా బ్రతికేది అంటే నీకు జర్మనీలో పౌరసత్వం ఉన్నది నిజం కదా అని అడిగింది 15 ఏళ్లుగా తనకు అన్యాయం జరిగిందని కోర్టు చెప్పిన మాట నిజం కాదా..తండ్రి చాటు బిడ్డగా నియోజవర్గ ప్రజలను మోసం చేసి గెలిచిన వ్యక్తి రమేష్ బాబు అదే 2009లో కేవలం 1800 ఓట్ల తేడాతో ఓడిపోయిన నేను ఆనాడే గెలిచుంటే ఈరోజు పరిస్థితి ఎలా ఉండేదో నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుతో కలికోట సూరమ్మ చెరువు, మర్రిపెల్లి రిజర్వాయర్ పనులు మొదలై కొనసాగుతున్న మాట వాస్తవం కాదా నాది మచ్చలేని కుటుంబమని ఎన్నోసార్లు చెప్పావు మరి ఇప్పుడు ఏమంటావు రమేష్ బాబు ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం గత పదిహేనేళ్లుగా రమేష్ బాబు పై తాను న్యాయపరంగా పోరాటం చేశానే తప్పితే ఏనాడు వ్యక్తిగతంగా విమర్శలు చేయలేదని కానీ రమేష్ బాబు తో పాటు ఆయన అనుచరులు తనను ఎన్నో ఇబ్బందులు పెట్టారు, కేసులో ఇరికించే ప్రయత్నం చేశారు తులనాడే మాటలు మాట్లాడింది నిజం కదా అయినప్పటికీ వారిపై వ్యక్తిగతంగా నాకు ఎలాంటి కోపం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడ్డాను అందుకే ఈనాడు నేను గెలిచాను భారత న్యాయవ్యవస్థలో ఈ తీర్పు ఒక చక్కటి వేదికగా నిలిచింది రమేష్ బాబు 1991 లో భారత దేశ పౌరసత్వం రద్దు చేసుకుని మళ్ళీ మూడు 2009లో భారతదేశ పౌరసత్వం పొందారు 2013 సంవత్సరంలో జర్మనీ పాస్పోర్ట్ రెన్యువల్ చేసుకున్నది తప్ప భారతదేశ పాస్పోర్ట్ ఎందుకు రెన్యువల్ చేసుకోలేదు.ఓసీఐ కార్డు ఉన్న వ్యక్తి భారతదేశంలో ఓటు వేయడానికి అనర్హుడు మళ్లీ పది సంవత్సరాలు ఓసి కార్డు పొడిగించమని ఎందుకు అడిగారు తన పరపతి ఉపయోగించి ఓటర్ లిస్టులో పేరు ఎక్కించు కున్నారు దరఖాస్తు సమయంలో ప్రస్తుత దేశం జర్మనీ అని పూర్వపు దేశం భారతదేశం అని చెప్పిన మాట వాస్తవం కాదా తప్పైందని క్షమించమని అడగాల్సింది పోయి మళ్లీ తీర్పు పట్ల నిరాశచెందడం సబావేన ఇప్పటికైనా అర్థం చేసుకొని లేనిపోని ఆరోపణలు చేయడం మానేసి నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎన్ని అవంతరాలు ఎదురైన ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నేను చివరి వరకు ప్రజల క్షేత్రంలోనే ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళు ఎందుకు కృషి చేస్తాను15సంవత్సరా లుగా ఆది శ్రీనివాస్ కు అన్యాయం జరిగిందని సాక్షాత్తు కోర్ట్ చెప్పింది ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరం తర్వాత గెలిచిన రోజే అది కూడా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన రోజు కోర్టు తీర్పు రావడం ఆనందంగా ఉంది న్యాయస్థానాల పట్ల ఒక నమ్మకం ఉంది 15 సంవత్సరాలుగా కోర్టులను భారతదేశాన్ని మోసం చేసినందుకు హైకోర్టు 30 లక్షల దండగ వేసింది ఈ తీర్పు వలన దేశంలో ఇలాంటి తప్పు చేయడానికి భయపడతారు గత 15 ఏండ్ల నా సుదీర్ఘ పోరాటంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ మరొకసారికి అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

## అసైన్మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తహసిల్దార్ల పై ఏసీబీ దాడులు నిర్వహించాలి

- ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నవారిని గుర్తించండి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
అసైన్మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తహసిల్దార్ల పై ఏసీబీ అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు సిపిఎం పార్టీ చేసిన ప్రచారంలో భాగంగా తమ దృష్టికి చాలా విషయాలు వచ్చాయని అందులో వివిధ గ్రామాలలో రాజకీయ నాయకులు పలుకుబడి గల వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, కుంటలు, చెరువుల భూమిని సైతం కబ్జాలు చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులకు రెవెన్యూ వివిధ మండలాల్లోని తహసిల్దారుడు కొందరు అధిక డబ్బులు తీసుకొని అసైన్మెంట్ భూములను సైతం పట్టా భూములుగా మార్చిన అధికారులు ఉన్నారని, ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించుకున్నారని ఏసీ అధికారులు గుర్తించి అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. దళితులు, పేద రైతులు తమ తండ్రుల పేరుపై ఉన్న అసైన్మెంట్ భూములను తమ పేరుపై మార్చాలని తహసిల్దార్ కార్యాలయాల తిరుగుతున్న వారి పేర్లు మార్చడం లేదని, కొన్నిచోట్ల డబ్బులు తీసుకొని మార్చిన సంఘటనలు మా దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి అవినీతి తహసిల్దార్లను ప్రభుత్వమే గుర్తించాలని బీద రైతు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నరాన్నారు. అలాంటిది ఏసీబీ కార్యాలయానికి వెళ్లి వారికి ఫిర్యాదు చేయాలంటే అమాయకులైన రైతుల కు తెలియదన్నారు. కామారెడ్డి, ఉమ్మడి మాచారెడ్డి తది తర మండలాల్లో చాలా చోట్ల దేవాలయ, ప్రభుత్వ, కుం టలు చెరువుల శిఖం భూములను రాజకీయ నాయకులకు కొందరు తహసిల్దార్లు పట్ట భూములుగా మార్చి చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. చాలాచోట్ల కుంటలను కబ్జాలు చేసి అక్కడ వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరం, కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గౌండ, అజయ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ ద్వారా రెండవ పంటలకు నీటిని విడుదల

### రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వస్తుందో అలాంటి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాం సాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ ద్వారా రెండవ పంటలకు నీటిని ఆయన విడుదల చేసారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ ప్రాజెక్టు ను ఆయన సందర్శించారు. విశ్రాంతి భవనం లో ఏర్పాటుచేసిన ఫోటో ఛాయా చిత్ర ప్రదర్శనను మంత్రి తిలకించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, దేశ చరిత్రలో 100 ఏళ్ల చరిత్ర కలిగి నవాబ్ అలీ నవాబ్ జంగ్ కట్టిన నిజాం సాగర్ ప్రాజెకు అని తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లు కు బోనస్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అని తెలిపారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. శాఖకు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినా లాభం చేకూరలేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి రూ.27వేల కోట్లు ఖర్చుపెట్టినా కొత్తగా ఒక్క ఎకరాకు నీటిని అందించలేకపోయారని విమర్శించారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే అది కూలిపోయిందన్నారు. కాళేశ్వరం నీటిని వినియోగించకపోయినా రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ఈ యేడు వరి ధాన్యాన్ని 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామన్నారు. రైతులకు ముందుగా ప్రకటించిన విధంగా సన్నలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని స్పష్టం చేశారు. ఐదు ఏళ్లపాటు సన్నాలకు బోనస్ ఇస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతులకు రైతు భరోసా విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు నీటి విడుదల ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటిని వినియోగించుకోవాలని తెలిపారు.
నాగమడుగును త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లెండి ప్రాజెక్టుపై మహారాష్ట్ర అధికారులతో చర్చలు జరిపి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు 10 నెలల్లో 55 వేల పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రంలోని 115 కోట్ల మంది ఉచిత బస్సు సౌకర్యం పొందారని తెలిపారు. రానున్న కాలంలో రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం



శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో మంచి దిగుబడి ఎకరానికి 40 నుండి 50 బస్తాల ధాన్యం సాగవుతుందని తెలిపారు. తెలంగాణ లో మొదలు నాట్లు ఈ ప్రాంతంలోనే వేయడం జరుగుతుందని, రెండవ పంట కూడా ముందుగానే నార్లు వేయడం జరుగుతుందని తెలిపారు. నీటిని ఆన్ ఆఫ్ పద్ధతిలో వినియోగించు కుంటున్నామని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ, అభివృద్ధికి దూరంగా ఉన్న నియోజక వర్గం అని, లెండి, నాగమడుగు ప్రాజెక్టులు పూర్తి చేస్తే రైతాంగం బాగుపడుతుందని తెలిపారు. చిన్న చిన్న ట్యాంకులు పనులు పూర్తిచేయాలని కోరారు.
నిజాంసాగర్ ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు షెట్టర్ల ఏర్పాటు కోసం నిధులివ్వాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆయా శాఖల చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపత్ రావు బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డా.చెన్నమనేని వికాస్ తో కలిసి ప్రారంభించారు కార్యక్రమంలో మాట్లాడుతూ యువత మత్తు మందుకు బానిసలు కాకుండా ఆటలు ఆడటం అలవాటు చేసుకోవాలని సూచించారు ఈ పోటిలను నిర్వహిస్తున్న చైతన్య యూత్ క్లబ్ నిర్వాహకులను అభినందించారు.

## గ్రూప్ -11పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 %దీచీూ% అమలు.

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ పోలీస్ కమిషనరేట్ జిల్లా పరిధిలో రేపు డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే %ు+ూాజ% (గ్రూప్-11 పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన తెలిపారు.ఈ పరీక్షలను సజావుగా నిర్వహించేం దుకు రేపటి నుండి రెండు రోజుల పాటు గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిం చబడే పరీక్షా కేంద్రాలలో వద్ద డిసెంబర్ 15వ తేది ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16వతేది సాయంత్రం 07:00 వరకు అం క్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరా లలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పార్లమెంట్ పై ముష్కరుల దాడిలో వీరమరణం పొందిన అమరులకు నివాళులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాకిస్థాన్ ప్రేరేపిత తీవ్రవాదుల దాడిలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు.పాకిస్థాన్ ఐఎస్ఐ ప్రేరేపిత తీవ్రవాదులు 2001లో సరిగ్గా ఇదే రోజున (డిసెంబర్ 13వతేదీ) పార్లమెంటుపై దాడికి తెగబడిన విషయం తెలిసిందే.ఆ ముష్కరుల దాడిలో ప్రాణాలర్పించిన పార్లమెంట్ ఉద్యోగులు,భద్రతా సిబ్బందికి ప్రతిఏటా ఇదే రోజున వారి త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటిస్తారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శుక్రవారం ఉదయం పార్లమెంట్ ఆవరణలో అమరవీరుల స్మృతి చిహ్నాం వద్ద పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# మైనింగ్ శాఖ టాస్క్ ఫోర్ సమీక్ష సమావేశం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మైనింగ్ శాఖ ఆధ్వర్యంలోహోఏర్పాటు చేసిన మైనింగ్ టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొని జిల్లాలోని వివిధ మండలాల తాహాసిల్దార్లు, జిల్లా పోలీసు అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో మైనింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆర్డీవోలు కమిషనర్ ఆఫ్ పోలీస్, మైన్స్ అండ్ జువాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్, ఆయా మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలతో కమిటీలుగా ఏర్పాటు చేసి జిల్లాలో నిర్వహిస్తున్న మైనింగ్ అనుమతుల వివరాలు పనిచేస్తున్న మైనింగ్ మూసివేయబడిన మైనింగ్ ల నివేదికలను తయారు చేసి సమర్పించవలసినది ఆదేశించడమైనది. అట్టి నివేదికలు ఇప్పటికీ సమర్పించబదని అధికారులతో సమీక్ష నిర్వహించి ఈ రోజు సాయంత్రం వరకు నివేదికలు సమర్పించవలసినదినదిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల విద్యాలయాల సంక్షేమ వసతి గృహాల్లో రేపు జరగబోయే డైట్ చార్జీల పెంపు ప్రత్యేక కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించే ప్రత్యేక కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత మండల తాసిల్దార్లను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమం లో ఎడి మైన్స్ రవి శంకర్ , వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జి డబ్ల్యూ ఎం సి డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, సంబంధిత మండలాల తహసీల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

### పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య భేటీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ నష్కల్-హసన్ పర్తి, నష్కల్ -చింతలపల్లి బై పాస్ లైన్ కారణంగా వరంగల్ త్రినగరి అభివృద్ధికి అవరోధాలేర్పడకుండా, రైతాంగం వ్యవసాయ కమతాలు ముక్కలు కాకుండా ఉండే రీతిలో తాను ప్రత్యామ్నాయ అలైన్ మెంట్ ప్రతిపాదనలు చేయనున్నట్టు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి తెలంగాణ రైల్వే ప్రాజెక్టుల పురోగతి అంశాన్ని చర్చించిన సందర్భంలో వరంగల్ ఎంపీ తాను ప్రత్యామ్నాయాలను మంత్రి దృష్టికి తెస్తానని వివరించారు. కాజీపేటలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటవుతున్న వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ను గురించి, కాజీపేట ప్లాట్ ఫామ్ ల విస్తరణ గురించి కూడా మంత్రితో జరిగిన సమావేశంలో పునరుద్ఘాటించినట్టు , ఈ అంశంలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ కడియం కావ్య వెల్లడించారు. కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని కేంద్ర మంత్రికి ఎంపీ గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని తెలిపారు. ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారని వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది కాజీపేట వాసుల కల మాత్రమే కాదని.. యావత్ తెలంగాణ స్వప్నమని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పార్లమెంట్ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు.

# తీవ్రవాద దాడులకు బలైన పార్లమెంట్ సిబ్బందికి ఎంపీ వద్దిరాజు నివాళి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్13:

2001 డిసెంబర్ 13న పార్లమెంటుపై తీవ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన పార్లమెంట్ స్టాఫ్ మరియు భద్రతా సిబ్బందికి బి ఆర్ ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో వారి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# సరస్వతీ పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయండి

**భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడండి.**

**సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగులో అధికారులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఈ పుష్కరాలకు పక్క మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్ర భక్తులు కూడా వస్తారని, అందుచేత ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సరస్వతీ నదికి వచ్చే ఏడాది(2025లో) పుష్కరాలు రానున్న నేపథ్యంలో, పుష్కరాల నిర్వహణకు అధికారులు అంచనా నివేదికలు సిద్ధం చేయాలని ఆమె పేర్కొన్నారు. సరస్వతీ పుష్కరాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, సమాచార, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో మంత్రి కొండా సురేఖ శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని తన పేషీలో ముందస్తు సమీక్షా సమా వేశం నిర్వహించారు. కాళేశ్వరం ఆలయ చరిత్ర ప్రకారం, 'గురు' (బృహస్పతి) 'మిథున' (మిథునం) రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు నిర్వహిస్తామని అధికారులు చెప్పగా, పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులను పలు వివరాలు ఆమె అధికారులను అడిగారు. గతంలో సరస్వతీ పుష్కరాలకు దాదాపు 30 వేల మంది భక్తులు పుష్కర స్నానం చేశారని... ఈసారి 50 వేల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నామని మంత్రికి వివరించారు. ఆ మేరకు ఏర్పాట్లను చేయాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వెల్లడించారు. అయితే,చిన్న పిల్లలు, స్త్రీలు, వృద్ధులు ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి సురేఖ ప్రత్యేకంగా అడిగారు. వారికి ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారని ప్రశ్నించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రస్తుతం ఉన్నవారితో పాటు పుష్కరాలు జరిగే కాలపరిమితికి స్పెషల్ గా కొంతమందిని నియమించాలని స్థానిక కలెక్టర్, ఈఓని ఆదేశించారు. గ్రామీణ మంచినీటి శాఖ ద్వారా పట్టణంలోని ప్రధాన కూడళ్లు, గోదావరి, దేవాలయ పరిసర ప్రాంతాల్లో సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. భక్తులు స్నానాల కోసం నల్లాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కాళేశ్వరంలో అంతర్గత రోడ్లు తాత్కాలిక రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. 12 రోజుల పాటు ప్రతి రోజూ ఒక్కో రకమైన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రధాన రహదారికి మరమ్మతులు చేయాలని రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలను తొలగించాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వైద్య కేంద్రాలు పెట్టాలని,



అత్యవసర వైద్య సేవలకు మహాదేవ పూర్, కాటారంలలో ప్రత్యేక రూములు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు నిబద్ధతతో పనిచేసి 12 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయవంతం చేయాలని అన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరంలో అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పనుల విషయంలో ఎటువంటి ఇబ్బందులున్నా తనను సంప్రదించాలని, భక్తులకు మాత్రం ఎటువంటి ఆటంకం కలగ వద్దని మంత్రి సురేఖ ప్రత్యేటకంగా చెప్పారు. ఈ రివ్యూ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణా రావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, కాళేశ్వరం ఆలయ ఈవో మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చేద్దాం

**సోలార్ పవర్ ప్లాంట్ , డైరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలి.**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,పి.ప్రావీణ్య గార్లతో కలిసి రెండు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రివూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి పదంలో నడిపించుటకు సమిష్టి గా రెండు జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత జిల్లా అధికారుల కృషి ఎంతో అవసరమని వారు అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెక్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయవలసినదిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి రెండు జిల్లాల కలెక్టర్లను కోరారు.ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించుట కు మహిళా సాధికారత సాదించుటలో భాగంగా డైరీ ఫామ్ ఏర్పాటుకు దిశ నిర్దేశం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరారు.

శాసన సభ్యులు మాట్లాడుతూ పరకాల నియోజక వర్గ అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహసీల్దార్లు పురమాయించాలని జిల్లా కలెక్టర్లను కోరారు.

ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరం అని ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డైరీ ఫాం అవసరముందని అందుకు కావలసిన ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్లను కోరడమైనది. ఉకల్,సంగెం,కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డైరీ ని సంధర్శించడమైనదని,అందులో దాదాపు 20 వేల మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తూన్నారని, తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నారని అదే తరహా లో నియోజక వర్గం అభివృద్ధి కి జిల్లా కలెక్టర్ల తో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జనవరి 7న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు గానూ చైతన్యం, ఉత్సాహవంతులైన మహిళలను ఎంపిక చేయుటకు పరకాల నియోజకవర్గంలోని మండలాల వారిగా 500 మందిని ఎంపిక చేసి నివేదికలను త్వరగా సమర్పించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ మండలాల వారిగా డైరీ అభివృద్ధికి ఇంట్లో ఉపాధి అవకాశాలు పెంపొడించుటకు జిల్లాలో పాడి గేదల నివేదికలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం అయినది.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ , వరంగల్, హనుమకొండ డిఆర్ డి ఓ పి డి లు కౌసల్యాదేవి,యం శ్రీనివాస్, ఎల్ డి ఎం రాజు, శ్రీనివాసులు, టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ స్వామి,రెండు జిల్లాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 15న దత్త క్షేత్రంలో దత్త జయంతి వేడుకలు

**భక్తులచే ఉత్సవ మూర్తి కీ తైలం తో అభిషేకం.**

**పౌర్ణమి దత్త హెూమం 54 సార్లు దత్త స్తవం పారాయణం.**

**భక్తులకు మహ అన్న ప్రసాదం వితరణ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదిగురువు.. అత్రి మహర్షి. అనసూయ మాత ల పుత్రుడు. గురువులకే గురువు అవధూత నడయాడే దత్తాత్రేయ స్వామీ జయంతి వేడుకలు ఈ నెల 15 వ తేది ఆదివారం రోజున దత్త క్షేత్రం లో అత్యంత వైభవం గా నిర్వహిస్తున్నట్టు శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞాన బోధ సభ ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు..మార్గశిర మాసం పౌర్ణమి రోజున దత్త స్వామి జయంతి ని పురస్కరించుకొని ములుగు రోడ్డు శ్రీ వరద దత్త క్షేత్రం లో శ్రీ వరద దత్తాత్రేయ స్వామి వారి పూజలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి దర్శనం.. నిత్య పూజ ప్రారంభం అవుతుంది ఉదయం 9 గంటల నుండి దత్తాత్రేయ స్వామీ ఉత్సవమూర్తి కీ భక్తుల చేత తైలం తో అభిషేకం ప్రారంభం అయి 12 గంటల వరకు కొనసాగుతుంది ఉదయం 11 గంటలకు పౌర్ణమి శ్రీ దత్త హెూమం నిర్వహించడం పూర్ణహుతి జరుగును మధ్యాహ్నం 12 గంటలకు మూల విరాట్ శ్రీ వరద



దత్తాత్రేయ స్వామీ కీ తైలం.. సుగంధ ద్రవ్యములు.. పంచ అమృతం లతో అభిషేకం జరుగుతుంది అని తెలిపారు అనంతరం స్వామీ వారికీ అలంకరణ.. అర్చన. మహ నైవేద్యం.. మహ మంగళ హారతి. మంత్ర పుషం జరుగును ఈ సందర్భంగా ఉదయం నుండి 54 సార్లు శ్రీ దత్త స్తవం భక్తుల చే పారాయణం జరుగునని మధ్యాహ్నం 1 గంట నుండి భక్తుల కు మహ అన్న ప్రసాదం వితరణ జరుగుతుంది ఈ పూజ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వైవీ వామన్ రావు తెలిపారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి - డిపిఓ ఆశాలత.

ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 13



ముదిగొండ,వమ్మి,చిరుమర్రి, న్యూ లక్ష్మీపురం గ్రామాలలో శుక్రవారం డిపిఓ ఆశాలత క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి సెక్రెటరీలతో మాట్లాడారు ఇండ్ల సర్వే యాప్ లో సాంకేతిక లోపాలు ఏమైనా తలెత్తుతున్నాయా అని ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా లబ్దిదారుల గుర్తింపు చేపట్టాలన్నారు. లోపాలు లేకుండా సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు.వారి వెంట ఎంపీఓ వాల్మీకి కిషోర్, పంచాయతీ సెక్రటరీలు మరీదు రాధిక, భూక్య నగేష్,డేగల సురేష్ గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి

ఖమ్మం (కూసుమంచి) నీలగిరి వార్త ప్రతినిధి

రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్రూటిని పూర్తయిందని,



మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతులకు సంకెళ్లు సిగ్గుచేటు

**బానోతు భద్రు నాయక్**

ఖమ్మం, వార్త ప్రతినిధి డిసెంబర్ 13:



ప్రజా ప్రభుత్వమని చాటుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శిం చారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం జిల్లాలో రైతులకు సంకెళ్లు వేసిన సంఘటన పై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీహనేడు తన పాలనలో ఇటువంటి ఘటనలకు ఆస్కారం ఇవ్వటం ఓటు వేసి గెలిపించిన ప్రజలకు అవమాన కరమన్నారు. ఈ విషయంలో కొంతమంది పోలీసులను సస్పెండ్ చేయడం , ముఖ్యమంత్రి దీనిని ఖండించడం సరిపోద్దన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.